# సామాన్య భక్తులకు తెలియని తిరుమలేశుని విశేషాలు

పరమ పుణ్యక్షేత్రమైన తిరుమల వైభవం ఇంతింతని చెప్పలేం. రోజుకు 250 కిలోల పూలవినియోగం... ఏడాదికి ఆరు కోట్ల లడ్లు...

తిరుమల ఆలయ విస్తీర్ణం సుమారు 2.2 ఎకరాలు. ఆలయ నిర్మాణం 413 అడుగుల పొడవున, 263 అడుగుల వెడల్పున దీర్ఘచతురస్రాకారములో, గర్భాలయం12.9×12.9 పొడవూ వెడల్పులతో చతురస్రాకారంలో ఉంటాయి. స్వామి విగ్రహం తొమ్మిది అడుగుల తొమ్మిది అంగుళాల ఎత్తు ఉంటుంది.

భక్తుల నుంచి అత్యధికంగా విరాళాలు, కానుకలు వెల్లువెత్తుతున్న ధార్మిక సంస్థలలో 'వాటికన్ తరువాతి స్థానం తిరుమలదే' అని కొందరంటే... 'కాదు కాదు తిరుమలదే ప్రథమస్థానం' అని మరికొందరు అంటారు. ఏదేమైనా టన్నుల కొద్దీ నగలూ ఏడాదికి రూ 750 కోట్ల నుంచి రూ 800 కోట్ల దాకా ఆదాయంతో శ్రీవారి బొక్కసం నిండిపోతోంది. ఏడకొండలవాడి రోజువారీ ఆదాయమే సుమారు రూ2 నుంచి రూ 2.25 కోట్ల దాకా ఉంటుంది.

1803లో ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం బూందీని ప్రసాదంగా పంచడం మొదలుపెట్టింది. చివరిగా అనేక రూపాలు మారి లడ్డూగా స్థిరపడింది.

తిరుమలలో రోజుకు లక్షాముప్పైఐదువేల చిన్న లడ్డూలు, 2500 నుంచి 3000 పెద్ద లడ్డూలు అవీ ఇవీ అన్నీ కలిపి... రోజుకు లక్షన్నర లడ్డూలు తయారవుతున్నాయి. వాటి తయారీకి ఒక్కరోజున వాడుతున్న సంబారాలు... 4,500 కిలోల శనగపిండి, 9,000 కిలోల చక్కెర, 1080 కిలోల జీడిపప్పు, 120 కిలోల యాలకులు, 250 కిలోల కలకండ, 500 కిలోల ఎండుద్రాక్ష, 4,875 కిలోల నెయ్యి, ఈ సంఖ్యలన్నీ సాధారణ రోజులకు సంబంధించినవి మాత్రమే. వారాంతాల్లో 2.5 లక్షల లడ్డూలు, మొత్తంగా ఏడాదికి ఆరుకోట్ల లడ్డూలు తయారవుతాయి. వెంకన్నకు నివేదించిన అతిపెద్దలడ్డూ బరువు 32 కిలోలు. లడ్డూ తయారీకి అవసరమైన నేతిని ఏడుకొండల వాడి ఆలయం వెలుపల ఉన్న నాలుగు ట్యాంకర్లలో నిల్వచేస్తారు. ఒక్కో ట్యాంకు సామర్థ్యం... 20 వేల లీటర్లు. పైపులైను ద్వారా ఆ నేతిని పోటుకు సరఫరా చేస్తారు. అన్న ప్రసాదాల కోసం రోజుకు 20 నుంచి 30 బస్తాల బియ్యం వినియోగిస్తారు. స్వామికి అన్నప్రసాదాలు చేసేందుకు ఉపయోగించే పెద్ద గంగాళాన్ని 'మన్రో గంగాళం' అంటారు. ఒకప్పుడు దత్తత మండలం (నేటి రాయలసీమ) కలెక్టర్‌గా పనిచేసిన సర్‌థామస్ మన్రో అనే బ్రిటీష్ అధికారి శ్రీవారిని చూడాలని తపించేవాడట. ఆ కోరిక తీరలేదుగానీ ఆయన బహూకరించిన గంగాళంలోనే నేటికీ శ్రీనివాసుడికి ప్రసాదం అందుతోంది.

ప్రతి మంగళవారం స్వామికి జరిపించే అష్టదళపాదపద్మారాధన సేవలో భాగంగా 108 సువర్ణ పుష్పాలతో పూజిస్తారు. ఆ బంగారు పూలను చేయించింది గుంటూరుకు చెందిన షేక్‌హుస్సేన్ అనే మహమ్మదీయుడు. తిరుమలేశుని



ఆలయంతో పాటు కొండపైన ఉన్న అన్ని అనుబంధ ఆలయాలకూ కలిపి రోజూ 800 కిలోల పువ్వులను వినియోగిస్తారు. అందులో 250 కిలోల పూలను శ్రీవారి అలంకరణ కోసమే ఉపయోగిస్తారు. పూల కొనుగోళ్ల కోసం తితిదే ఏటా సుమారు రూ22 లక్షలు ఖర్చుచేస్తోంది. 24×7 గంటలూ పనిచేసే తిరుమల కల్యాణకట్ట ప్రపంచంలోనే అతి పెద్ద క్షురకర్మశాల. రోజుకు మూడు షిఫ్టులుగా 500మంది క్షురకులు అక్కడ నిర్విరామంగా పనిచేస్తారు. తిరుమలలో తలనీలాలిచ్చే మహిళల కేశాల పొడవు 16 నుంచి 32 అంగుళాల పొడవుండి, మొదళ్లు చివర్లు ఒక క్రమపద్ధతిలో ఉంటే కిలో వెంట్రుకలకు రూ 7000కు పైగానే ధర పలుకుతుంది. ముప్ఫై ఏళ్లకు ముందు శ్రీవారి ఆర్జితసేవలూ వాటి ధరలూ ఇలా ఉండేవి. కర్పూరహారతి రూ1, తోమాల సేవానంతర దర్శనం రూ4, సహస్రనామ అర్చనాంతర దర్శనం రూ4, అభిషేకానంతర దర్శనం రూ4, ప్రత్యేక దర్శనం రూ25, పూలంగిసేవ రూ60. ఉదయం సుప్రభాతం నుంచి రాత్రి శయనింపు సేవ వరకూ స్వామివారికి ఒకరోజు జరిగే అన్ని సేవలలో పాల్గొనే అవకాశాన్ని కల్పించేది 'ఉదయాస్తమాన సేవ'. ఆ టిక్కెట్టు వెల... రూ 10 లక్షలు. హారతి కోసం స్వామివారి ఆలయంలో రోజుకు 6 కిలోల కర్పూరం వినియోగిస్తారు. దీపారాధన కోసం ఆవునెయ్యి, నువ్వులనూనె 50 కిలోల వరకూ ఉపయోగిస్తారు.

ఆసియాలోనే అతిపెద్ద సోలార్‌కుక్కర్ శ్రీవారి నిత్యాన్నదానం కాంప్లెక్స్‌లో ఉంది. ఆ కుక్కర్‌లో రోజుకు 30 వేలమందికి సరిపడా ఆహారం సిద్ధం చేయగల శక్తి కలది.

తితిదే నిర్వహిస్తున్న 'శ్రీ వేంకటేశ్వరా డిజిటల్ లైబ్రరీ' లో పురాతన గ్రంథాలు, లిఖితప్రతులు, తాళపత్రాలలో ఉన్న సమాచారాన్ని డిజిటలైజ్ చేస్తున్నారు. ఇప్పటివరకూ అలా 14వేలకు పైగా గ్రంథాలను కంప్యూటరీకరించారు.

ఇలా జరిగే జనోపయోగ కార్యక్రమాల్ను విశదపరచాలనే ఈ వ్యాసోద్దేశం. ●



చిత్తశుద్ధిగల కార్యనిర్వహణాధికారి ఎల్వీ.సుబ్రహ్మణ్యం

చాలామంది సమర్థులైన కార్యనిర్వహణాధికారులు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులుగా వచ్చారు. చిత్తశుద్ధితో పనిచేసారు. కానీ దేశ జనాభా పెరిగినట్టు తిరుమల కొండకు వచ్చే రోజువారీ భక్తుల సంఖ్య లక్షకు చేరుకుంటుంది. మహాలఘు దర్శనంలో 'లిప్త' మాత్రం కూడా శ్రీవారి దర్శనం కలుగుట లేదు. ఎల్వీ సుబ్రహ్మణ్యం వచ్చినప్పట్నుంచీ భక్తులకు తృప్తికర దర్శనం ఎలా కలిగించాలీ అని అహరహ ప్రయత్నం చేస్తున్నారు. మెత్తగా కనిపించినా ఘట్టివాడు. భక్తులకు భక్తుడు. శ్రీవారి నిజ సేవకుడు. ఆయన ప్రయత్నం ఫలించాలని శ్రీవారిని ప్రార్థిస్తున్నాం.

ఆంధ్రజాతి శౌర్యాన్ని చాటుతూ తెల్లజాతితో పోరాడిన అసహాయ శూరుడు సాటిలేని మేటి వీరుడు

# అల్లూరి సీతారామరాజు



## - ఒక్కడే యోధుడు, ఒక్కడే వీరుడు, ఒక్కడే స్వాతంత్ర యోధుడు -

నాయకులు ఆయన్ను విప్లవ వీరుడన్నారు. గిరిజన ప్రజలు ఆయన్ను దేంవుడైన 'రాముడు' అన్నారు, వీరాధివీరుడన్నారు. జనం అందరూ వదిలేసిన అడవి జనులకు ఆత్మారాముడైనాడు. ఆశ్రితజన మందారుడైనాడు. వారిలోని అమాయకత్వాన్ని రూపుమాపాడు. శాస్త్రములను చదువుకున్నవాడు కాడు. శస్త్రాలను నేర్చుకున్నవాడు కాడు. యుద్ధనైపుణ్యం లేనివాడు. అయితే అతడే అసలైన ఆంధ్ర వీరుడు. అసువులనర్పించినవాడు. తొమ్మిదవ తరగతి వరకు చదువు కున్ననూ, క్షత్రియ కుటుంబంలో జన్మించినవాడు కాబట్టి, క్షాత్రధర్మం తెలిసిన వాడు, సత్యఅహింసా ధర్మము లెరింగినవాడు. అధర్మంపై పోరాడిన వాడు. అన్యాయమని తన మనస్సుకు తోచినప్పుడు సాహసానికి వెనుదీయని వాడు.

ఆదిశంకర భగవత్పాదులు అతి చిన్న వయసులోనే ధర్మసంస్థాపనం, హిందూ ధర్మ పునరుద్ధరణకు నడుము కట్టినట్టు, అమాయక అడవి జనులను మేలుకొల్పుతూ, వారిలో స్థైర్యాన్నీ, దేశభక్తినీ, శౌర్యాన్నీ ప్రోది చేసి, వాళ్ళందరినీ దేశభక్తి సారంతో బాటు యుద్ధనిపుణులుగా, సాయుధులుగా తయారుచేసిన సామాన్య క్షత్రియ కుటుంబంలోని అసామాన్య బిడ్డ. అసహాశూరుడు.

ప్రపంచంలో శక్తివంతమైన మహాసామ్రాజ్య నేతలైన బ్రిటిష్ సామ్రాజ్య నేతలు, అనైక్యంగా ఉన్న మన దేశ స్వతంత్ర సంస్థాన రాజులను వ్యాపార మిషతో మోసం చేసి, దుర్మార్గంగా దేశం మొత్తాన్ని ఆక్రమించిన సత్యాన్నెటింగి, గిరిజనుల కెరిగింపచేసి, వారికి సాయుధ పోరాటం నేర్పి, సీమ దొరతనాన్ని తరిమివేయాలని, సత్యమనస్సుతో, త్యాగభావంతో మహా శక్తివంతమైన బ్రిటిష్ దొరలను మట్టపెట్టే శౌర్యంతో ధర్మయుద్ధం చేసిన వాడొక్కడే ఒక్కడు! ఆ అల్లూరి సీతారామరాజు. గుండెల్లోంచి నెత్తురు చిందే యువతకు ఆదర్శంగా, ఆంధ్ర జాతి పౌరుషాన్ని అంతా ప్రోది చేసి, స్వాతంత్రేచ్ఛకు సంకేతంగా, సాయుధ పోరాటమే సరియైన మార్గమని, ధర్మయుత యుద్ధ ధర్మమూర్తిగా అఖండ ధర్మపోరాట గరిమతో పోరాడిన ఆదర్శ సాహసవీరుడు తెలుగుజాతి గర్వించదగిన ఒకే ఒక సాహసవీరుడు అల్లూరి శ్రీరామరాజు.

తెల్లవారి దౌష్టీకాన్ని ఎదురించి పోరాడిన 1857 నాటి స్వాతంత్ర సంగ్రామం చల్లారిపోయింది. కానీ అల్లూరి శ్రీరామరాజు తిరుగుబాటు సంగ్రామం ప్రత్యేకతనొందింది. 1922 సం॥ములో అల్లూరి శ్రీరామరాజు సంగ్రామ శంఖం పూరించేనాటికి భారతదేశం బ్రిటిష్ సార్వభౌమాధికారంలో పటిష్టంగా ఉంది. అప్పటికే గాంధీగారి సహాయ నిరాకరణోద్యమానికి, విద్యార్థులూ, న్యాయవాదులూ, అనేకానేక రంగాల ఉత్తర భారత ప్రజలు ఉద్యమంలో పాల్గొన్నారు. కళాశాలలూ, ఉన్నత పాఠశాలలకూ వెళ్ళకుండా విద్యార్థులు ఉద్యమాన్ని తీవ్రతరం చేయడంతో కొన్నిచోట్ల చెదురుమదురు హింసా సంఘటనలు జరిగాయ్. హింసా మార్గంలోకి ఉద్యమం ప్రవేశించిందని గాంధీగారు ఉద్యమాన్ని ఆపమని ఆదేశించారు. ఇది ఉద్యమకారులకు నిరాశ కల్గించింది. ఇదే తగిన సమయమని బ్రిటిష్ ప్రభుత్వం ఉద్యమకారుల అణచివేతను ఆరంభించింది.

ఎక్కడ ఉద్యమకారులుంటే అక్కడ కాల్పులు, పిస్తోళ్లు, తుపాకీ పేలుళ్ళు. నేలతల్లి రక్తవర్ణంగా మారింది. ఆ తరుణంలో అరుణజ్వలిత కిరణ కాంతులతో ఉద్యమం తలపెట్టాడీ తెలుగుతేజో పుంజం అల్లూరి శ్రీరామరాజు. విప్లవ ఉద్యమాలు నిర్వహించిన అనుభవం లేదు. గిరిజనుల రక్షణ, దేశ రక్షణలు రెండూ ఆయనలో ఓ ధృఢ సంకల్పాన్ని కల్పించాయ్. అల్లూరి వద్ద ధన బలం, సైనిక బలం లేదు. ఆయుధాలతో పోరాడినది లేదు.

రాచబిడ్డయినందున రాచపౌరుషం ఉంది. దేశ భక్తి ఉంది. ప్రజలను క్షోభపెట్టే పరదేశీయులను దేశం నుంచీ తరిమెయ్యాలనే సంకల్పం ప్రబలింది. అది వజ్ర సంకల్పం. ఇతఃపూర్వం తిరుగుబాటులు చేసిన వారంతా పేరున్నవారే. అద్భుత విజయాలను కరతాలమలకం చేసుకున్నవారు కూడా. అగ్ర నాయకుల సమన్వయ లోపం, బహునాయకత్వముల కారణంగా, ఆధునిక ఆయుధాల లేమి, వ్యూహాత్మక, తప్పిదాల వలన 1857 ప్రధమ సంగ్రామం అనండి, తిరుగుబాటు అనండి. రెండేళ్ళు తిరగకుండానే నీరుగారిపోయింది.

తరువాత ప్రాణం పణంగా ఒడ్డే అజాద్ హిందూ ఫౌజు అనే సాయుధ సైన్యాన్ని చేకూర్చుకుని ఆధునిక, ఆయుధాలతో మిత్రదేశాల సహకారం పొంది ఎదురుకెదురుగా బెదురు లేకుండా నెదుర్కొన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ అనుమానాస్పదపు పరిస్థితుల్లో అదృశ్యం కావడం (విమాన ప్రమాదం అంటారు కొందరు) అర్ధంతరంగా తిరుగుబాటు నిలిచిపోయింది. ఆ సైన్యంలోని ఓ దక్షిణాది ధీరవనిత కెప్టెన్ లక్ష్మి మొన్న మొన్ననే స్వర్గస్థురాలైంది.

సీతారామరాజు గారి తిరుగుబాటు రామరావణ యుద్ధం వంటి ధర్మయుద్ధం. అడవిజనులకు తుపాకులనిచ్చి, వాళ్లను మెషీన్ గన్నులుగా తయారుచేసారు, మహా సైనికుల్నిగా చేసారు. వారందరూ సీతారామరాజును శ్రీరామచంద్రునిగానే విశ్వసించారు. సీతారామరాజు ధర్మపరుడు, నీతిపరుడు, దైవబలం కలవాడు, సత్యవంతుడు కావడం వలన - ముందుగా చెప్పి పోలీసు స్టేషన్లు, సైనిక ఠాణాలపై మెరుపుదాడి చేసేవాడు. అక్కడున్న

ఆయుధాలనూ, ఫిరంగి గుళ్లను స్వాధీనం చేసుకొనేవాడు. దొరలైతే పిట్టలను కాల్చినట్టు కాల్చేవాడు. మెరుపుదాడులు చేసేవాడు. మణ్యంలో జరుగుతున్న ఈ తిరుగుబాటు మెరుపుదాడుల్లా జరిగేది. ప్రజలు గ్రామీణులు సైనికులుగా మెరుపుదాడులకు దిగేసరికి బ్రిటిష్ సైనికులు, పోలీసులూ, కాలూ,చెయ్యి పోగొట్టుకొనడమో, ఫలాయనం చేయడమో చేసేవారు. మద్రాసు వివిధ ప్రదేశాల్నుంచీ బ్రిటిష్ సైన్యం మందీ మార్బలం కూర్చుకొనే వచ్చేసరికి ఫలానా పోలీసు ఠానాకు, ఫలానా సమయానికి వస్తున్నానని వచ్చి సీతారామరాజు వాళ్ళను క్షతగాత్రులను చేసి, వాళ్ళ ఆయుధాలు పట్టుకుని వెళ్ళేవారు. ఆ ఆయుధాలతోనే వారిని ఆవంకా, ఈవంకా తిరుగుబాటులు చేయడంలో మొనగాడయ్యాడు. ఆరితేరిన వీరుడూ, అరివీర భయంకరుడైనాడు.

ఔరంగజేబు సేనలను ఛత్రపతి శివాజీ చెండాడినట్టు రెండున్నర సంవత్సరములు బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టిన అసమాన వీరుడు అల్లూరి శ్రీరామరాజు. బ్రిటిష్ వారు మద్రాసులోని పోలీసు శాఖనూ, సైనికులందర్నీ సీతారామరాజు దండువైపు పంపారు. 700 మంది దాకా ధీరులైన పోలీసులు, 30, 40 మంది పెద్ద పెద్ద సైన్యాధికారులు, లక్షలకు లక్షలు పోసిన తుపాకులు, గుళ్ళు, సైనికులు, చిరునామా లేకుండాపోయారు.

కొండలలోకి పోవడం, మన్యంలో చొచ్చుకెళ్ళి తిరగడం వారికి సాధ్యం గాకపోయింది. ఎన్నో యుద్ధతంత్రాలు నేర్చి, ఎన్నో దేశాల యుద్ధాల్లో కాకలుతీరిన బ్రిటిష్ సేనలకే అతడు చిక్కక, రెండేళ్ళు దండకారణ్యంలో పోరు చేసాడు. శ్రీరామరాజు వయసు అప్పటికి 25 ఏండ్లే. దండకారణ్యంలో ఆనాడు శ్రీరామచంద్రుడు ఖరదూషణాదులను చంపిన చందంగా ఎన్నో యుద్ధాలందు అనుభవం పొందిన బ్రిటిష్ సేనలనే ముప్పతిప్పలు పెట్టిన ధీరుడు సీతారామరాజు! ఏ సంగ్రామ అనుభవం ఉందని అంతటి ఆయుధ నేర్పరులైన వారిని గడగడ లాడించాడు. అంటే అతని ఆత్మబలం, దేశంపట్ల కల అపారమైన భక్తి, దైవబలం, ధర్మబలం, అవక్ర పరాక్రమం అనే చెప్పాలి.

ఆరోజుల్లో అఖిల భారత కాంగ్రెసు (అసలు కాంగ్రెస్) సంఘ, ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు అప్పటికి అనగా 1923 సం॥ము సెప్టెంబర్ 6న వెలువడిన 'ది హిందు' పత్రిక జరిపిన గోష్ఠిలో అల్లూరి సీతారామరాజు గురించి చెబుతూ, యావద్దేశమూ అయోమయంలో కొట్టుమిట్టులాడుతున్న విపత్కర పరిస్థితుల్లో "నెత్తురు మరిగే పౌరుషంతో (అది ఆవేశం కానేకాదు) అవక్ర పరాక్రమంతో ప్రజాసేన కూడగట్టుకుని సింహంలా మెరుపుదాడులతో పోరాడిన మహావీరుడు ఒకే ఒక్కడు అల్లూరి సీతారామరాజు' అంటూ అభివర్ణించారు. ఆ కొండలూ, కోనలూ, లోయల్లో పోరాడడమే ఒక గొప్ప సాహసం. ప్రాణాలను లెక్కించకుండా దాస్యమూ దారిద్ర్యముతో మ్రగుతున్న ప్రజల కోసం పోరాడి, రూథర్‌ఫర్డు అనే తొల్లదొర జిత్తులమారి పన్నాగంలో పట్టుబడి, 'ధైర్యముంటే కాల్చురా' అంటూ గుండెలనొడ్డి వీరోచితంగా, నేలకొరిగిన తెలుగుబిడ్డ అల్లూరి సీతారామరాజు. అటువంటి ఘనచరిత్ర కల్గిన ఆంధ్రదేశమా! నీవే స్థాయిలో ఉన్నావ్. ఆస్తి పాస్తులను చివరకు ప్రాణాలను సహితమూ కాంగ్రెసుకు ధారపోసి ఆరడుగుల నేల కూడా చితికి లేకుండాపోయిన ఆంధ్ర కాంగ్రెసు నాయకులెక్కడ ఉన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులుగారిలా ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటున్న ఆంధ్రనాయకులున్నారా? లేరు, లేరు, ఎప్పుడు వస్తారో తెలియదు. వారి చరిత్రలను భవిష్యత్తరాలకు చెప్పేవారు లేరు. ●

## ఆదివాసీల చైతన్య జ్వాల!

అడవి బిడ్డలపై తెల్లదొరల ఆగడాలను ప్రశ్నించి, మన్యం మట్టిలో పోరాట చైతన్యాన్ని పండించి, భరతభూమి నుంచి బ్రిటిష్ వలన పాలకులను తరిమి తరిమికొట్టాలనే సమరశంఖం పూరించిన మొనగాడు, విప్లవమూర్తి అల్లూరి సీతారామరాజు, విశాఖజిల్లా, పాండ్రంకి గ్రామంలో అమ్మమ్మ ఇంట 1897 జూలై 4న వెంకటరామరాజు, నారాయణమ్మ దంపతులకు జన్మించిన అల్లూరి బాల్యం స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా, మోగల్లులో గడిచింది. బాల్యంలోనే విప్లవ భావాలకు లోనైన సీతారామరాజు ఆంగ్ల విద్యపై ఆసక్తి చూపక విలువిద్య, గుర్రపుస్వారీ, హస్తసాముద్రికం, యోగా వంటి విద్యల్లో నైపుణ్యం సాధించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసాలతో ప్రభావితుడైన అల్లూరి, 17 ఏళ్ల వయసులోనే పశ్చిమ బెంగాల్‌ను సందర్శించారు. ఆరోజుల్లో బెంగాల్, పంజాబ్ ప్రాంతాలు జాతీయ విప్లవకారులకు నిలయాలుగా విలసిల్లాయి. తెల్లదొరల చెర నుంచి దేశాన్ని విముక్తి చేయడానికి గాంధీ చేపట్టిన అహింసా విధానాన్ని అల్లూరి మొదట సమర్థించినా, తరువాతి కాలంలో విప్లవం వైపు మొగ్గుచూపారు. మణ్యం ప్రాంతంలోని ఆదివాసులపై వలస పాలకులు సాగిస్తున్న దురాగతాలు అల్లూరిని తీవ్రంగా కలచివేశాయి. ఆదివాసుల్లో చైతన్యాన్ని నింపి, మన్యం పోరాటం ద్వారా స్వాతంత్ర్యం సమరానికి కొత్త బాటలేయాలన్న తలంపుతో సంప్రదాయ ఆయుధాలకు పదును పెట్టాడు. అల్లూరి పోరాటానికి దన్నుగా ఆదివాసీ ప్రజలనుంచి గంటందొర, మల్లుదొర, అగ్గిరాజులను బందిపోట్లుగా చిత్రించి ప్రచారం చేయడంతో, 1922లో ప్రత్యక్షపోరుకు సిద్ధపడక తప్పలేదు. బహిరంగంగా ప్రకటించి పోలీసు ఠాణాలపై దాడులు సాగించి ఆయుధాలు పట్టుకెళ్లడం బ్రిటిష్ పాలకులు మలబార్ పోలీసులతో పాటు అస్సాం రైఫిల్స్‌ను రంగంలోకి దించారు. కొయ్యూరు సమీపంలోని నడింపల్లె వద్ద అల్లూరికి కుడిభుజంగా భావించే మల్లుదొరను బంధించిన పోలీసులు, అల్లూరిని పట్టిచ్చిన వారికి బహుమతినిస్తామని ప్రకటించారు. 1924లో గుంటూరు కలెక్టర్‌గా వచ్చిన రూథర్‌ఫర్డ్‌ను ఏజెన్సీ ప్రత్యేక కమీషనర్‌గా నియమించింది. అల్లూరిని పట్టివ్వాలంటూ రూథర్‌ఫర్డ్ మన్యం ప్రజలపై దమనకాండ సాగించాడు. 1924 మే 7 సూర్యోదయ వేళ అల్లూరిని అరెస్టు చేసి, మంప సమీపంలో చెట్టుకు కట్టేసి కాల్చి చంపారు. 26 ఏళ్ల వయసులో దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అల్లూరి త్యాగాన్ని భారత ప్రభుత్వం అధికారికంగా గుర్తించకపోవడం విచారకరం.


If you want Comfortable Stay-
Stay at

badam group

BADAM BALAKRISHNA HOTEL

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

Compliments from
Sri Krishna Bhat

When you come to
Holy Pilgrimage Centre Tirupati & Tirumala

WOOD SIDE ANNEXE
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

WOODSIDE
Ring Road, Tirumala. Ph : 517504

HOTEL WOODSIDE
E.Car Street, Tirupathi. Ph : 2284464

# ఆంధ్రులకుండే ఆత్మ గౌరవం ఆంధ్రకేసరితోనే పోయింది!!

## ముఖ్యమంత్రి తన చొక్కా బొత్తాములు కుట్టుకున్నారన్న చరిత్ర ఎక్కడైనా ఉన్నదా?

### - ఒక్క ప్రకాశం పంతులు చరిత్రలోనే ఉన్నది!!! -

టంగుటూరి ప్రకాశం పంతులు వంటి నీతిమంతులూ, ధీమంతులూ, దేశచరిత్రలో ఆయనకు ముందుగానీ, తరువాతగానీ ఒక్కరంటే ఒక్కరు లేరు. ఎక్కడేనా ఉన్నా ఆయన తరువాత వ్యక్తిగానే చెప్పుకోవాలి.

ఆయన ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి ప్రధానమంత్రిగా (అప్పటిఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రిని ప్రధానమంత్రి అనేవారు) పనిచేశారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత తొలి ముఖ్యమంత్రిగా పనిచేసారు. ఆయన ముక్కుసూటితనాన్నీ, నిజాయితీనీ చూచిన కాంగ్రెసు నాయకులు, సహచరులూ ఆయన్ను ఏ పదవిలోనూ పూర్తికాలము ఉండనీయలేదు. దేశానికి ఎంతో విలువైన సేవచేసిన ప్రకాశంగారు, కాంగ్రెసులో ఇమడ లేక బయటకు వచ్చి 'ప్రజాపార్టీ' పెట్టి 'స్వరాజ్య' పత్రికపెట్టి, తాను న్యాయవృత్తి ద్వారా సంపాదించిన కోట్లాది ఆస్తిని దేశసేవలో పోగొట్టు కున్నారు. పిన్న వయస్సులో ఎంత పేదతనం అనుభవించారో, న్యాయపట్టానందుకుని న్యాయవాదిగా లక్షలకు లక్షలు సంపాదించారు. అది అంతయూ దేశసేవ, కాంగ్రెసు సేవ కోసం ఖర్చుపెట్టి, చిల్లుగవ్వ లేకుండా బ్రతికారు. నేతల్లో త్యాగమూర్తి.



మద్రాసు, రాజమండ్రి, ఒంగోలుల్లో ఆయనకు పెద్ద పెద్ద భవనాలుండేవి. ఖరీదైన కారులుండేవి. ఎవరికీ తలవంచేవారు కాదు.గాంధీతోగానీ, నెహ్రూతోగానీ అవసరం వస్తే, ఎదుర్కొనే స్వభావం కల ధీరుడు. అందుకే కాంగ్రెసు పెద్దలు కేంద్రం వరకూ ఆయన్ను ఎదగనీయకుండా అడ్డుపడ్డారు. రాజగోపాలా చారికి ప్రకాశంగారంటే అసలు పడేది కాదు. నెహ్రూతో రాజాజీ ప్రకాశంగారిపై పితూరీలు చేసేవారు. దానితో నెహ్రూ కూడా ప్రకాశం గారిపై కసి పెంచుకున్నారు.

జరుగుతున్న అన్యాయాలను చూచి ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని తీర్మానం చేసారు. మద్రాసు కోసం పట్టుబట్టారు. రాజాజీ అడ్డురావడం, ఆంధ్రానాయకులు కూడా కొంతమంది కేంద్రానికి తొత్తుకావడంతో మద్రాసు మనకు రాకుండా పోయింది. కాంగ్రెస్‌తో వచ్చిన బేధాభిప్రాయాలతో ఆయన ప్రజాపార్టీ స్థాపించారు. ఎక్కువస్థానాలు గెలుచుకుని కాంగ్రెసుతో కలిసి తొలి రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు రాజధానిగా ఏర్పాట్లు చేశారు. ప్రజల అవసరమేదో గ్రహించి, స్వంతంగా నిర్ణయాలు తీసుకొనే సాహసత్వం ఆయన దగ్గరే ఉన్నది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సంవత్సరం కాలంలోనే విజయవాడ కృష్ణానదిపై బారేజి నిర్మాణాన్ని చేబట్టారు. ఆ బేరేజ్‌కి ఆయన అభిమానులందరూ ప్రకాశం బారేజి అనే పేరు పెట్టారు. తిరుపతిలోని వేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని స్థాపింపచేసింది ఆయనే! సహకార (కోఆపరేటివ్) విధానాన్ని ప్రవేశపెట్టిందీ ఆయనే. హరిజనుల అభ్యున్నతి కోసం 'హరిజన్‌డే' నిర్ణయం చేసిందీ ప్రకాశంగారే. అలా ఎన్నో ప్రజాహిత కార్యక్రమాల్ని చేసారు. ఆయన సింహం వంటి మగధీరుడు, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుని అమలుజరిపేవాడు. కొండెములు చెప్పే కాంగ్రెసు నాయకులు గానీ, కేంద్రంలోని పెద్ద స్థాయి నాయకులుగానీ, ప్రత్యక్షంగాగానీ పరోక్షంగాగాని వైరుధ్యంగా మాట్లాడే ధైర్యము ఉండేది కాదు, రాజగోపాలాచారి, నెహ్రూ ప్రకాశంగారిపై అక్కసు పెంచుకున్నారు. ఎలాగైనా ప్రకాశంగారిని ముఖ్యమంత్రిత్వం నుంచీ తప్పించాలనే ఎత్తుగడతో అవిశ్వాస తీర్మానం పెట్టించి, 1954సం॥ము నవంబరులో (అంటే అప్పటికి ప్రకాశం మంత్రి వర్గం ఏర్పడి) ప్రకాశం గారిని ముఖ్యమంత్రి గద్దె నుంచీ దింపారు. ఈ కుట్రలో అప్పటి స్పీకర్ చేతి వాటితనం ఉంది. రాష్ట్రపతి పాలనం వచ్చింది. అయితే నెహ్రూకు ప్రకాశంగారి నాయక సామర్థ్యం, సత్యశీలం బాగా తెలుసు. ఎలాగైనా ప్రకాశంగారిని తిరిగి కాంగ్రెసులోనికి తెచ్చుకుని, మరల ముఖ్యమంత్రిని చేయాలని భావించారు. ప్రకాశంగారు స్వాభిమానం, ఆత్మగౌరవంకల మనిషి కాబట్టి అందుకు ఆయన అంగీకరించలేదు. తిరిగి ప్రజాపార్టీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల మద్దతుతో గెలిచాయ్. కానీ కాంగ్రెస్ అధిష్టానానికి, ఎవరికీ తలవొంచని ప్రకాశంగారికి ముఖ్యమంత్రిత్వం కట్టపెట్టడానికి యిష్టంలేదు. అప్పటి అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు దేబర్, లాల్ బహదూర్ శాస్త్రితో కలిసి విజయవాడ వచ్చి ప్రకాశం పంతుల్ను ముఖ్యమంత్రిగాకుండా చేయడానికి శకుని కుటిలాలన్నిటిని ఉపయోగించి, బెజవాడ గోపాలరెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నికచేసారు. ఈ జిత్తులన్నిటినీ ప్రకాశం గ్రహించారు. ప్రజల మద్దతు ఉంటే ముఖ్యమంత్రి కాగలం, లేకుంటే లేదనుకుని ప్రక్కనున్న పల్లెటూరికి మండుటెండలో ఓ రాచకార్యంపై వెళ్ళారు. అంత పెద్ద వయసులోనూ, వజ్రసంకల్పుడు ఎండలోనే తిరిగి వచ్చి, గెస్టుహౌస్‌లో అలాగే నిద్రపోయారు. అప్పటికాయన వయస్సు 83సంవత్సరాలు. కొంతకాలానికి ఆయనకు కంటిచూపు తగ్గింది. కాగితాలు, పత్రికలు కళ్ళకు దగ్గరగా పెట్టుకుని చదివేవారు. రోజుకు రెండు గంటలు నడిచే ఆయన ఉదయం 10 నిమిషాలు సాయంత్రం పది నిమిషాలూ నడవడం ప్రారంభించారు. ప్రక్కన మనిషి తోడులేకున్నా పర్యటనలు చేసేవారు. తరచు హైదరాబాదు, మద్రాసు, విజయవాడలు వెళ్ళేవారు. ప్రకాశం గారి ఆస్తులన్నీ కరిగిపోయాయ్. మద్రాసులో 'స్వరాజ్య' పత్రిక పెట్టిన భవనం కోర్టువేలంలో పోయింది. వయసుమీరినా ప్రయాణాలు చేస్తూనే ఉన్నారు. కారు పెట్రోలుకు కూడా డబ్బులుండేవి కావు. రైళ్ళలోనే వెళ్ళేవారు. దక్షిణ భారతదేశంలోని ఉమ్మడి రాష్ట్ర ప్రధానిగానూ, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగాను, 'ప్రజలే ప్రకాశం, ప్రకాశమే ప్రజలు' అన్న రీతిలో పేరొందిన మహామనిషి, చివరి కాలంలో ఇబ్బందులు పడడమే గాకుండా, లాల్చీ జేబులో చిల్లుగవ్వలేని వారయ్యారు. 1956 సం॥ములో ఆంధ్రులు కలలుగన్న ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అందరూ ప్రకాశం పంతులు గార్ని ముఖ్యమంత్రి చేస్తారనుకున్నవారికి నిరాశే కలిగింది. ఆయనకు మాత్రం నిరాశ కలుగలేదు.


1957 సం॥ 'మే' నెల మండుటెండలో ఒంగోలు వెళ్లారు. ఆయనకు వడదెబ్బ తగిలింది. హైదరాబాద్ వెళ్ళిన తరువాత కూడా తగ్గలేదు. ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు. 18 రోజులుగా చికిత్స జరుగుతూంది. అంతకంతకు ఆయన నీరసించిపోతున్నారు. డాక్టర్లు ఆక్సిజన్ పెట్టాలన్నారు. పంతులుగారు అంగీకరించలేదు. అలా మరో రెండు రోజులు గడిచి 20 రోజున కళ్ళు మూతలు పడుతున్నాయ్. మిత్రులు చొరవచేసి ఆక్సిజన్ పెట్టించారు. పరిస్థితి మారలేదు. కఫం కమ్ముకుని ఊపిరితిత్తుల వ్యాధికి గురి అయ్యారు. ఆయన ప్రాణం కాపాడేందుకు డాక్టర్లు ఎన్నో ప్రయత్నాలు చేసారు. ఫలితం శూన్యమవుతుంది. ఆనాటి సాయంకాల సమయంలో కొడుకు, కోడలు, మనమలు, మనమరాళ్ళు ఆయన్ను చూచి బాధపడుతున్నారు. అభిమానులు రోదిస్తున్నారు. ఆ రోజు రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో– 'విశ్వాస ఘాతుకుల మధ్య ఎందుకుంటావ్. రా, లేచిరా నాలో కలిసిపో' అనినట్లుగా పరమేశ్వర జ్యోతిలో ఆయన అసువులు కలిసిపోయాయి.

**ప్రకాశం చితిలో వేయడానికి ఆయన వద్ద చివరిదశలో చిల్లుగవ్వలేదు.**

కృష్ణుడు బోయవాని బాణం దెబ్బకు అసువులు విడవగానే, కలుషిత, కల్లోల కలియుగం ఏర్పడినట్టు– ఆంధ్రదేశంలోనే కాదు, అఖిల భారతదేశంలో కూడా కల్లోల కలియుగం ఏర్పడింది. ఊరూరా గాంధీ విగ్రహాలు పెట్టిన గ్రామీణులు ప్రకాశం గారి విగ్రహాల్ని ఆస్థాయిలో పెట్టిన దాఖలాలు లేవు.

**చిరంజీవి పార్టీ పెట్టినపుడు ఆంధ్రకేసరి ప్రకాశంగానీ, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటాలుంచాలనీ భావించలేదు.**

# రాజులందు రాజనీతిని పాలించిన ప్రభువు కృష్ణదేవరాయలు వారే!



వేదవ్యాసుడు మహాభారతంలోని ఉద్యోగ పర్వంలో రాజనీతిని బోధించాడు. శ్రీకృష్ణదేవరాయలు తన 'ఆముక్త మాల్యద'లో దానికి దీటుగా మరిన్ని సూత్రాలను చెప్పాడు. అదే యామున రాజనీతిగా ప్రసిద్ధికెక్కింది. అన్ని కాలాలలోనూ, అందరికీ పనికివచ్చే నీతిసూత్రాలవి.

రాజు ప్రజాశ్రేయస్సును కోరితే, ప్రజలు కూడా రాజు శ్రేయస్సును కాంక్షిస్తారు. దానివలన ప్రయోజనం ఏముంది? అని అడగకూడదు. ప్రజలనందరినీ ఒకేరకంగా ఆలన పాలన చేస్తే, దానిని భగవంతుడు ఎందుకు ప్రశంసించడు?

చక్రవర్తి అయిన ప్రభువు ఆజ్ఞకు ప్రజలు భయపడతారు. దుర్గమాలను ఆప్తులయిన సత్పురుషులకే ఇవ్వు. దుర్గాలను పాలించే వారికి పర రాజుల సేనలను ఎదుర్కొని దుర్గాలను రక్షించుకోదగిన బలాన్ని ఇవ్వు. వారిని బలహీనులుగా ఉంచకూడదు. ముందుగా పదవి ఇస్తూ వృద్ధిలోకి తీసుకువచ్చి, ఆతరవాత తగ్గిస్తే మనిషికి కోపం వస్తుంది. కనుక సేవకుల శీలాన్ని విచారించి క్రమంగా పదవి పెంచుతూ, వాని వలన పనులు చేయించుకుంటూ ఉండాలి.

ఉత్తమకులంలో పుట్టిన అభిజాత్యహీనుడు, విద్యాహీనుడు అసత్యవాది, ద్రోహబుద్ధి, నిందకు వెరవనివాడు, దేశాంతరవాసి, ధర్మశూన్యుడు అయినవానిని చేరనీయరాదు. స్వధర్మాన్ని ఉపేక్షించేవారిని కీలక పదవులకు ఎంపిక చేయకూడదు.

తగిన మంత్రివర్గం లభించకపోతే రాజనీతి తలచి రాజు స్వయంగా కార్యాలు విచారించుకోవాలి. అందువల్ల కార్యాలు కావచ్చు. కాకపోవచ్చు. అంతేకాని బలం, ధనం కాపాడుకుంటూ శాంతితో గడపక పైవానిని ఎవరినో మంత్రిగా చేసి, ఆ గుణహీనుడు గుమ్మడికాయ అంత ముత్యమై మనోవ్యధ కలిగిస్తుంటే వానికి వశుడై ఉండే రాజు తన బతుకే వాని చేతిలో పెట్టుకొని బతుకవలసినవాడు అవుతాడు సుమా! ఒక్క అధికారాన్ని అనేకులకు ఇస్తే, వారు వారివారి హితులను చేర్చుకొని నిర్వహించినట్లు అయిన కార్యాలు సులువుగా అవుతాయి. అలాకాక ఎన్నో అధికారాలు ఒకనికే అప్పగిస్తే పనులు జరగటం కష్టం అవుతుంది.

ఏ పనికైనా ధనం ఒక్కటే చాలదు. ఎందరో అధికుల తోడ్పాటు కావలసి ఉంటుంది. అటువంటి వారిని కూడగట్టుకొనటానికి మార్దవం, సత్యవర్తనం కలిగిన మిత్రులు కావాలి. ఖజానా, గుర్రాలు మొదలైనవి ఉన్నప్పటికీ వానిని కనిపెట్టి వర్ధిల్లచేసే సమర్థులయిన మనుష్యుల తోడ్పాటు తప్పక కావాలి. అటువంటి తోడ్పాటు లేని ఎన్నో రాజ్యాలు శత్రువులకు లోబడి ఉండటం తెలిసిందే!

దేవాలయాలపై అధికారం ధనతృష్ణ కలవానికి ఈయరాదు. అటువంటివారికి ఆ అధికారం ఇస్తే, వాడు ధనకాంక్ష చేత రాజ్యంలో కలిగే నష్టం తొలగించటం కోసం ఆ దేవాలయాలను రాజధనంలో చేరుస్తాడు. అది రాజుకి మంచిది కాదు. అందులో నుంచి ఏ కొద్దిగా తీసినా అతడు నశిస్తాడు. రైతు తన చేని గట్టులు చక్కచేసుకుని చేను మెత్తన అవ్వడానికి వేరు వెల్లంకులు తొలగించినట్లు, రాజు శత్రువుతో స్నేహం చేసయినా సరే తన రాజ్యాన్ని స్వాధీనం చేసుకుని అంతశ్శత్రువులను నిర్మూలించుకోవాలి.

కొండెగానిని మొద ట్లోనే తూలనాడక, వాడు చెప్పేవి అన్నీ వింటూ సత్యా సత్యాలు తెలుసు కుంటూ వానిని పరాభవించకుండా విడనాడాలి. వశ పరచు కొనరాని కొండలు, అడవు లను ఆక్రమించుకొని ప్రజలను పీడించే ఎరుకుల పొరుగూళ్లను నిర్ధనులైన శూరులకు ఇవ్వాలి. వారిద్దరూ ఒకరితో ఒకరు కలహించు కుంటే అది రాజుకే మేలు. అంతేకాక ఆటవిక జనులు ఉన్నచోట వారి వలన ప్రజా బాధ రోదన రాజుకి తప్పదు.

మంచి గుర్రాన్ని కాని, గొప్ప ఏనుగును కాని, తగిన మేత పెట్టి కనిపెట్టుకుని ఉండే భటునికే తప్ప పెద్ద అధికారులకు అప్పగించకూడదు. ఒకడు కార్యాలోచన సమయంలో బాగా విచారించి కర్తవ్యాన్ని సూచింపగా వాని తోడి ఉద్యోగి మాత్సరము చేత అది కర్తవ్యము కాదని మొదటివాని మాటలు ఖండించును. నీవు ఆ ఇద్దరి మాటలను విని, ఎవ్వరినీ కాదనక సెలవిచ్చి, పంపి, ఆ తరువాత మొదటివాడు చెప్పినట్లే చేస్తే మేలవుతుంది.

దుష్టమంత్రులు – పొలిమేరలలో శత్రువులుండగా చూసి, రాజ్యంలో దొంగలను ప్రోత్సహించి రాజును చిక్కులలో పెట్టి, తామే అతనికి దిక్కయినట్లు యథేచ్ఛగా వర్తిస్తారు. తమకు ఇష్టులయిన వారికే ధనం ఇప్పిస్తారు. అనిష్టులకు ఏమీ ఇవ్వరు. ఆడిన మాట తప్పుతారు. ఈరాజు ఇలా అసత్యం చెబుతాడు అని ప్రచారం చేసి యోగ్యులయినా వారిని చెంతకు చేరనీయరు. ఎంతో తీవ్రంగా ఉన్న జఠరాగ్ని కఫాది దోషాల చేత మందగింపుగా, శ్రేష్ఠమైన ఔషధం బయటి నుంచి వచ్చి ఆ దోషం రోగాన్ని అణచి, జఠరాగ్నికి బలం ఇచ్చే విధంగా రాజుచేత నియుక్తుడయిన యోగ్యపురుషుడు ఆ దుర్మంత్రులను అణచి రాజుకు శ్రేయం కలిగిస్తాడు. రాజనీతి చతురలో ఇలాటి ముఖ్య విషయాలను రాయలువారు చెప్పారు. రాళ్ళవంటి మనసులు కల మనవాళ్ళు గ్రహిస్తే, మంచిది.

(శ్రీకృష్ణదేవరాయల ఆముక్తమాల్యద నుంచి)

**SRI RAJARAJESWARI JEWELLERY**

**The Oldest Jewellery Shop in Pondy Bazaar**

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# గొప్పదార్శనికుడూ, ప్రధానమంత్రిగా ప్రపంచ అగ్రనేతల ప్రశంలందిన తెలుగు తేజం (పి.వి) వెంకట నరసింహారావు-91వ జయంతి సభకు రాని మన్మోహన్‌సింగ్!!



కృతజ్ఞత అనేది భారతీయదర్మం, వేదం కూడా నొక్కి నొక్కి చెప్పినది. ఓ గుమస్తా స్థాయిలో ఉన్న మన్మోహన్‌సింగ్‌ను పిలిపించి, తన మంత్రి వర్గంలో ఆర్థిక శాఖా మంత్రి పదవినిచ్చి, వెనక ఉండి అన్ని సలహాలూ, సూచనలూ యిచ్చినవాడు పి.వి.నరసింహారావు. సత్యశీలుడు వంగర జమీందారుల బిడ్డ. 20కి పైగా దేశ విదేశీ భాషల్లో పండితుడు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల సలహాదారునిగా, నెహ్రూ కుటుంబానికి నమ్మికగా, అవిరామంగా సేవలందించి, రాజకీయాల్నుంచీ స్వచ్ఛందంగా తొలగిన ఆయన్ను తిరిగి రాజకీయాల్లోకి రాజీవ్ గాంధీ లాక్కుని వచ్చారు. సోనియా గాంధీకి కూడా సలహాలిస్తూండే మేధావి. మితభాషి. పి.వి సారధ్యకౌశలాన్ని నెహ్రూ కుటుంబీకులు, ఉత్తరాదినేతలూ ఉపయోగించుకున్నారే తప్ప, ఏనాడూ ఆయనకు గుర్తింపు యివ్వలేదు. సోనియాగాంధీ ఇటలీ దేశస్థురాలు, భారతీయులకుండే కృతజ్ఞతా భావం గ్రహింపులేకపోవచ్చు! కానీ తనకొక గుర్తింపుతెచ్చి, ఆర్థిక మంత్రి చేసిన మన్మోహన్‌సింగ్‌కు కృతజ్ఞత లేకపోవడం క్షమించరానిది.

పి.వి.మరణించినపుడు ఢిల్లీలో ఒక స్మారక స్థలిని నిర్ణయించడంగానీ, తదుపరి ఆయన జయంతులు, వర్థంతులూ జరపడంలో గానీ ఏ శ్రద్ధా కనబరచలేదు సరికదా, మొన్న జూన్ 28న ఢిల్లీలోని ఆంధ్రాభవన్‌లో **పి.వి** 91వ జయంతి జరుపుతూ, ముఖ్యాతిథిగా ఆంధ్ర సంఘం పిలిచినపుడు ఆ సమావేశానికి మన్మోహన్ రానే లేదు. ఢిల్లీలో ఉండీ రాలేదంటే ఏమనుకోవాలి? గురునానక్ సూత్రాల్లో కృతజ్ఞత, కృపలకు ప్రాధాన్యమున్నది. కనీస కృతజ్ఞతాభావం మన్మోహన్‌సింగ్‌కు లేకపోవడం అత్యంత విచారకరం.

## మరో ద్రోహం ఏమంటే?

**పి.వి.** 91వ జయంతి సందర్భంగా ఆయన మీద మచ్చ (అగౌరవం) కలిగించడానికి 'అర్జునసింగ్' స్వీయచరిత్ర అంటూ ఓ గ్రంథ విశ్లేషణను చేబట్టి, బాబ్రీమసీదు విధ్వంస సమయంలో ఆయన తలుపులు మూసుకొని ప్రార్థనా గదిలో కూర్చున్నాడనీ, సోనియాగాంధీని కాంగ్రెసు అధ్యక్షురాల్నిగా చేయడానికి అంగీకరించలేదనీ అభాండాలు వేస్తూ, పత్రికలకు వార్తలందించడం ఎంతటి నీచం. అర్జునసింగ్ నీతిమంతుడా? సూర్యుడు మీద ఉమ్మువేస్తే తన మొఖమ్మీదనే పడినట్టు– నిజానికిది కాంగ్రెస్‌కే అవమానకరం. విదేశీ నాయకపెద్దలెవరూ దీనిని విశ్వసించరు. సత్య సంధునిగా దేశపాలనచేసి, ఇంగ్లాండుకు పెద్ద ఎత్తున మన బంగారాన్ని తాకట్టుపెట్టి 20 కోట్ల డాలర్లను అప్పుగా ప్రధాని చంద్రశేఖర్ తెచ్చిన ధనాన్ని, పి.వి ప్రధానియైన తరువాత ఆ మొత్తాన్ని చెల్లించి బంగారాన్ని విడిపించుకుని వచ్చిన సంగతి ప్రపంచ నాయకులకు తెలుసు. నేను అమెరికాలోని ఓహియో రాష్ట్రంలో జరిగిన 'తానా' సభల్లో ఉన్నప్పుడు ముఖ్య అతిథియైన అమెరికన్ దొర ఈ విషయాన్ని చెబుతూ మీ దేశ ప్రధాని పి.వి.నరసింహారావు గొప్ప ప్రధాని ఆర్థిక సంస్కర్త అని ప్రశంసించడం కళ్ళారా చూశాను. చెవులారా విన్నాను. చప్పట్లు కూడా కొట్టాను. ●

## పి.వి.నరసింహారావు సేవలు దేశచరిత్ర ఉన్నంత కాలం ఉంటాయ్!

దేశం స్వాతంత్రం పొందిన అనన్తరమ్ పాలన అంతా ఒకే కుటుంబం చుట్టూ తిరుగుతున్నది. మధ్యమధ్యలో ఆ (నెహ్రూ) కుటుంబపాలన చతికిల పడినా మరల మరల కోలుకుంటూనే ఉంటున్నది. నాయకుల్ని ఎదగనీయకుండా తమ హస్తగతం చేసుకుంటూనే ఉన్నది. కాంగ్రెసుకు ఊపిరి పోసినదే తెలుగువారూ, దక్షిణాదివారూ!

ఆంధ్రదేశం ఎప్పుడూ సమర్థులైన తెలుగునాయకులను కేంద్రస్థాయికి ఎదగనీయలేదు. అందుకే పి.వి.నరసింహారావు ఇందిరాగాంధీ ఆహ్వానంతో మహారాష్ట్ర లోకసభ (పార్లమెంటేరియన్) సభ్యునిగా కేంద్రానికి వెళ్ళారు. కేంద్ర కాబినెట్ మంత్రుల్లో మెరుగైన స్థానం సంపాదించడమే గాకుండా, నెహ్రూ కుటుంబంలోనూ (రాజీవ్‌గాంధీ వరకూ), విదేశాల్లోనూ చక్కని, సమర్థవంతుడైన నాయకునిగా పేరుపొందారు. దానికి తగినట్లుగానే రాజీవ్‌గాంధీ మరణానన్తరమ్ అందరికీ ఆమోదయోగ్యుడైన వ్యక్తిగా 1991 సం॥ము జూన్ 21న దేశప్రధాని పదవిని పి.వి. చేబట్టడం అయిదేండ్లూ పాలించడం జరిగింది.

**అయితే ఆ పదవిపై కన్నేసి, కలిసిరాని అర్జునసింగ్ అప్పట్నుంచీ పి.వి.నరసింహారావుపై అక్కసుతోనే ఉన్నారు. దక్షిణాదివారెవరూ ప్రధానమంత్రి కావడం అక్కడి వారందరికీ అయిష్టమే! అవినీతికి ఆరు ఆమడల దూరంలో ఉంటూ, మితభాషియైన పి.వి మీద వైరభావం చూపడంలో ఆశ్చర్యమేమీ లేదు.**

ఆయనకున్న కాంగ్రెసు సభ్యుల బలం 232 సభ్యులు మాత్రమే! పైగా విదేశీమారకపు విలువ 13 శాతానికి దిగిపోయింది. దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడానికి దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని సమూల సంస్కరణలతో చక్కదిద్దడానికి సాహసం చేసారు. మైనారిటీ అనే భయం ఆయన సిన్సియారిటికీ బెదిరిపోయింది. ఇతర పార్టీ కర్తల్లో ఆయనకున్న గౌరవం నైతికంగా తోడ్పడింది. ఆయనకు ముందు ప్రధానిగా ఉన్న చంద్రశేఖర్ బాంక్ ఆఫ్ ఇంగ్లాండుకు దేశ బంగారాన్ని తాకట్టు పెట్టి 20 కోట్ల డాలర్లను అప్పుగా తెచ్చి, దేశాన్ని అప్పుల ఊబిలోకి దింపేసారు. దేశానికి ఓ రెండు వారాల పాటు అయ్యే దిగుమతులకు సరిపడే 2100 కోట్ల విదేశ మారక ద్రవ్యం ప్రభుత్వం వద్ద ఉన్నది. పారిశ్రామిక పెట్టుబడులకు అందరూ నిరాసక్తత చూపుతున్న విపత్కర సమయం. రాజకీయ నాయకునికి ఆర్థిక మంత్రి స్థానం యివ్వకుండా, రాజకీయాల వాసనలేని మన్మోహన్‌సింగ్‌ను ఆర్థిక మంత్రిత్వం యిచ్చి, వెనుక తానుంటూ కార్పొరేట్ శక్తులకుత్సాహం కల్పించి, విదేశీ కంపెనీలు పెట్టుబడిపెట్టే వాతావరణానికి బాటలు వేసి, మార్గదర్శకత్వం చేస్తూ, దేశాన్ని వృద్ధిబాటలో నడిపించిన మేధావి, సత్యశీలుడూ పి.వి.నరసింహారావు. భారత్ ఆర్థికతకు జవసత్వాలను కల్పించిన ధీరుడైన ప్రధాని పి.వి.నరసింహారావు. ఆయన అయిదు సంవత్సరాలు ప్రధాని పదవిని పకడ్బందిగా నిర్వహించి, 14వేల కోట్లు డాలర్లు అనగా 6 లక్షల కోట్ల విదేశీ మారక నిధులను సమకూర్చి దేశ ఆర్థిక సంపత్కర జీవనస్థాయిని పెంచినవాడు, మన తెలుగువాడు, తెలుగు ప్రజలకే గాకుండా యావద్భారతానికి సచివుడైన పి.వి.నరసింహారావును, కాంగ్రెసుగానీ, నెహ్రూగాంధీ కుటుంబములు గానీ ప్రశంసించలేదు సరికదా, ఆయన కోర్టు చిక్కుల్లో పడినప్పుడు ఇసుమంతైననూ సహకరించకుండా వేదించారు. అందరూ ప్రధానుల్లో నెహ్రూ కన్నా కూడా పి.వి.నరసింహారావే గొప్ప ప్రధాని! వ్యవహారంలో చాణుక్యుడు, సాహిత్యవేత్తల్లో బహు భాషా పండితుడు. దేశాభిమాని, మాతృభాషాభిమాని. ఒక్క తెలుగువాడైనా **పి.వి.**కి 'భారతరత్న' యివ్వాలని పోరాడలేదు. ఎన్టీ రామారావు, వైయస్.రాజశేఖరరెడ్డి పి.వి.పైచూపినంత అభిమానాన్ని ఏ నాయకుడూ చూపలేదు.

# అరసి విరిసిన గంధ సుగంధం ఆర్యవైశ్యుల ధర్మగుణం!

## శ్రీరంగంలో దక్షిణ ఇండియా ఆర్యవైశ్య శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ధర్మపరిపాలనా సంస్థ వృద్ధాశ్రమం


ఆర్.ఆర్.నాథం


ఆర్. జీవన్‌కుమార్


ట్రస్టీ, నాథం వామభుజమైన గొల్లపూడి మురళిని సత్కరిస్తున్న జీవన్‌కుమార్

ఆయన మొక్కలు నాటుతాడు, దాన్ని మర్రి ఊడల వృక్షంలా పెంచుతాడు. ధర్మబద్ధితో దానజ్యోతిని వెలిగిస్తాడు. ఆ దాన దీపం కాంతులు వెదజల్లేట్లు, తానే దగ్గరుండేట్టు చూస్తాడు. అతడే ఆర్యవైశ్య సంజాతుడు, భక్తశిఖామణి ఆర్.ఆర్. నాథం. వయసు అతనికొక లెఖ్ఖ కాదు. ఇప్పటికే తొంభై ఏండ్లు. ఇంకో తొంభై ఏండ్లు కూడా జవసత్వాలతో బ్రతుకగలడు.

సాగరం ఆయనకు అందని లోతు కాదు, కొండ అతనికి ఎత్తు కాదు. ఏడుకొండలపై ఏడో కొండగా ఉన్న తిరుమల కొండపై రాయిారప్పలను చితగ్గొట్టి తాజ్‌మహల్ వంటి అందమైన వంద గదుల వసతి సత్రం కట్టాడు. ఊరూరా ఎన్టీ రామారావు, తెలుగుదేశం పార్టీ విస్తరణకు దిగినట్టు, తిరుమల సత్రం నిర్మాణం కొఱకు 366 రోజులూ తన వైశ్య కులస్థుల వద్దకు తిరిగి, ధ(ఘ)న సేకరణ చేసి అనుకున్నవిధంగా అన్ని వసతులుగల ఓ తాజ్ (బొంబాయి) హోటల్‌లా దక్షిణ ఇండియా ఆర్యవైశ్య వాసవీ కన్యకా పరమేశ్వరీ ధర్మపరిపాలన గుబ్బా మునిరత్నం సత్రం నిర్మించడంతో అతని మనం మానసరోవరం అంతటి పవిత్రమైంది, కీ॥శే॥ మల్లిఖార్జునరావు, కాసం రాధాకృష్ణ, సి.హెచ్. రామమూర్తి, గొల్లపూడి మురళి ఆదిగా గల హంసల వంటి వారు సత్రపాలనలో చేదోడయ్యారు. సుపుత్రరత్నం జీవన్‌కుమార్ అశ్వినికుమార్, దత్తపుత్రుని వంటి కృష్ణభట్ – ఇలా ఎందరో వెనుక బలంగా సత్రముల మీద సత్రములు కడుతూ, యాత్రీకుల వసతి సంక్షేమ కారకులవడం – శ్రీనివాసానుగ్రహమేమో! ఈ సత్ర విస్తరణలు షిర్డీ వరకూ విస్తరించాయ్. నాథం షిర్డీసాయి భక్తుడు కావడంతో అక్కడా 150 గదుల వసతులతో సత్రం నిత్యాన్న సంతర్పణతో జరుగుతూంది.

అల వేంకటేశ్వరుని ఆలయ పొదిలో శ్రీరంగనాథునికి స్థానం యిచ్చాడట. అదే ఆలయంలో ప్రవేశించగానే వామభాగమున ఉండే రంగనాథ మండపంగా ఉండిపోయింది. దక్షిణ ఇండియా ఆర్యవైశ్య వాసవీ కన్యకా పరమేశ్వరీ ధర్మపరిపాలన సంస్థ ఫౌండర్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.ఆర్. నాథం మెదడులో శ్రీరంగం రంగనాథుఁడేవి తలంపు కల్పించాడో ఏమో జూలై 15వ తేదీ భానువారం కావేరీ తీర రంగనాథుని క్షేత్రంలో పెద్దయెత్తున ఓ వృద్ధ ఆశ్రమానికి భూమిపూజను తమిళనాడు రాష్ట్ర గవర్నరు కొణిజేటి రోశయ్య దంపతులచే చేయించాడు. రోశయ్యతో నాథానికి కొన్ని సంవత్సరాల ప్రగాఢ పరిచయం, స్నేహం ఉన్నది. నాథం ప్రతీ కార్యక్రమాలకూ ఆయన వస్తూంటారు. ఈ భూమి పూజా సంబరానికి తిరుపతి నుంచీ, చెన్నయ్ నుంచీ చలువ డీలక్స్ బస్సుల్లో పెళ్ళివారు వెళ్ళినట్లు అతిథులందరూ వెళ్ళారు. మేనేజింగ్ ట్రస్టీ, జీవనకుమార్ వీరందరికీ చక్కని ఏర్పాట్లు చేసినట్లు విన్నాం. షరా మామూలే అన్నట్లు చక్రధారి కష్ణభట్, గొల్లపూడి మురళి, తిరుమల సత్రపు మేనేజర్ విజయకుమార్ ఇత్యాది ఆదిత్యులందరూ వెళ్లారు. అందరికీ మా శుభాశీస్సులు. ●


దక్షిణ ఇండియా ఆర్యవైశ్య శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ధర్మపరిపాలన సంస్థ శ్రీరంగంలో నిర్మిస్తున్న వృద్ధాశ్రమానికి భూమిపూజ చేస్తున్న గవర్నర్ రోశయ్య దంపతులు

Beautiful City - Beautiful Hotel



DO NOT MISS

Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

# తెలుగు నాయకుల తోడ్పాటుతోనే దేశ రాష్ట్రాల్లో కాంగ్రెసు పాలనం కొనసాగిస్తూంది!


## వారి సేవలను వాడుకుని గరికిపోచల్లా విసిరేస్తూంది!

తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎండగట్టాడు ఎన్టీరామారావు! కాంగ్రెస్ పార్టీ స్థాయిని పెంచాలనే సద్భావంతో దేశ ప్రధానిగా ఐదుసంవత్సరాలు పాలించి తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి, పడిపోయిన విదేశీ మారక విలువని పెంచి, భారతదేశ విలువను ప్రపంచదేశాల్లో పెంచిన తెలుగు తేజోరాశి **పి.వి.నరసింహారావును** చివరి రోజుల్లో చేజేతులా చిదిమివేసారు.

**ఓడదాటే వరకూ ఓడ మల్లయ్య ఓడదాటిన పిదప బోడిమల్లయ్య** అన్న విధంగా తెలుగువారి సేవలను ఉపయోగించుకుని, వారిని దిగత్రొక్కే విధానాన్ని కాంగ్రెసు నెహ్రూ కాలం నుంచే చేస్తూంది. భోగరాజు పట్టాభి సీతారామయ్య, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, పి.వి.నరసింహారావు, మొన్న మొన్నటి వై.యస్. రాజశేఖరరెడ్డి వరకూ గల తెలుగు నాయకులు కాంగ్రెసు వెన్నుపోటుకు గురియైనవారే!







అయితే, పట్టాభిగానీ ఆచార్యరంగా గానీ, టంగుటూరి ప్రకాశం పంతులుగానీ తెన్నేటి విశ్వనాథం వంటి ఆత్మ గౌరవం గల నాయకులు కాంగ్రెసు నీతి బాహ్యతను ఎండ గట్టి బయటకు వచ్చేసారు. ఆలాగే దక్షిణాదిన కామరాజ్ నాడార్, ఎస్.నిజలింగప్ప ప్రభృతులు అదే మార్గాన్నను సరించారు. నీలం సంజీవరెడ్డి, కాసుబ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు నెదుర్కొని తమకు తాముగా నిలబడ్డారు.

ఎన్టీయార్ తప్పటడుగులు వేయకున్ననాడు ఆంధ్రదేశంలో కాంగ్రెసు తిరిగి అధికారంలోకి వచ్చేది కాదు. అంతర్భేధంతో పరస్పర వైరుధ్యం కల్గించడం, వాజ్‌పేయ్‌ని మోసపుచ్చడం లాంటివి జరగని నాడు కేంద్రంలో బి.జె.పి.యే ఉండేది. అయినా ఈ వ్యాసానికి రాజకీయాలు ప్రధానం కావు.

తెలుగు నాయకుల్లో క్షమ, సహన గుణాలెక్కువగా ఉండడం, బానిస భావాలకు నెలవు కావడం ఒకరినొకరు పడగొట్టాలనే కుతంత్రభావం కలిగి ఉండడం వలన ప్రకాశం పంతులుగారి ముఖ్యమంత్రిత్వం పడిపోవడం జరిగింది. దేశానికి సర్వసమూ అప్పచెప్పి, చిరుగు చొక్కా, జేబులో చిల్లర కానీ లేని లేకున్ననూ ఎవర్నీ నిందించక 'విధి' యని భరించి 80వ పడిలో, మండుటెండలో నడిచి, ప్రాణాంతకానికి తెచ్చుకున్న మహా మనిషి. ఒక్కొక్కనాడు భోజనమే ఉండేది కాదు. అయినా ఆయన భీరుడు కాలేదు. ఆత్మ గౌరవాన్ని పోగొట్టుకోలేదు. సింహం ఆకలేసినా గరిక ముట్టదని నిరూపించారు. చివరివరకూ సింహంలానే బ్రతికారు.

బహుభాషా పాండిత్యం, నెమ్మది స్వభావం, ప్రజాసంక్షేమ కార్యకలాపాలపై దృష్టిని లగ్నం చేసి భూపరిమితి చట్టాన్ని, బడులలో తెలుగు చదువులను ప్రవేశపెట్టడం, అవినీతికి ఆస్కారం లేకుండా చేయడంతో– కాంగ్రెస్‌లోని వారే **పి.వి.**ని రాష్ట్రంలో ఎన్నికగాకుండా చేసినపుడు, ఇందిరాగాంధీ పిలుపుతో, మహారాష్ట్రలో లోక్‌సభ స్థానానికి పోటీచేసి, కేంద్రమంత్రి వర్గంలోకి వెళ్ళిపోయారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలకు కూడా ముఖ్య సలహాదారునిగా, నెహ్రూ కుటుంబానికి నేస్తంగా ఢిల్లీలోనే ఉండి, రాజీవ్‌గాంధీ దుర్మరణ పరిస్థితుల్లో– అందరి ఏకాభిప్రాయంతో కాంగ్రెసు అధ్యక్షునిగా, దేశప్రధానిగా రెండు పదవులను చాకచక్యంగా చేబట్టిన ధీమంతుడు, ఎక్కడో ఉద్యోగం చేసుకుంటున్న మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిని చేసిందీ, అర్జున సింగ్‌కు ప్రాధాన్యతగల మంత్రిత్వం యిచ్చినదీ పి.వి.గారే. కేసరిని అఖిలభారత కాంగ్రెస్ కోశాధికారి పదవినిచ్చినదీ, పి.వి.గారే ఇలా ఎందర్నో వెలుగులోకి తెచ్చిన **పి.వి.**నీ ఢిల్లీలో సమాధి లేకుండా చేసి, వారే చీకటిలోకంలోకి నెట్టేసారు. ●

**ఆంధ్రప్రదేశ్‌లో పోయిన కాంగ్రెసు చిరునామాను తన అవిశ్రాంత పాదయాత్రతో తిరిగి అధికారంలో తెచ్చిన ఘనత వై.యస్. రాజశేఖర రెడ్డే! ఏ రాష్ట్ర ముఖ్యమంత్రులు చేయని పాలనా విధానంతో రైతు సంక్షేమానికి అకుంఠిత కృషి చేసి రైతులకు ఉచిత విద్యుచ్ఛక్తీ, ఋణ మాఫీ, వైద్య సౌకర్యములూ, మహిళలకు పావలా వడ్డీ, ఋణాల మాఫీ వంటి జనసంక్షేమ కార్యక్రమాలను చేసింది రాజశేఖరరెడ్డి గారే! కేంద్రం లోని కాంగ్రెసుకు అధిక బలం యిచ్చిందీ రాజశేఖరుడే! కొత్తవారిని మంత్రులను చేసినవాడూ కాంగ్రెసును రెండు పర్యాయములు అధికారంలోకి తెచ్చినవాడే వై.యస్సు.**

## తప్పులెన్నువారు తండోపతండంబు!

శతక సాహిత్యం అందుబాటు లేకున్నందున జనులు మంచిచెడులు మరిచి పోతున్నారు. 'రాయి' వేయడమే ఆనందకరంగా భావించే అజ్ఞాన ప్రజలను ఏమను కోవాలి! కూచిమంచి తిమ్మకవి వ్రాసిన నీతి పద్యాన్ని మననం చేసుకోండి :

**బావిలోపల పడ్డ పాము వెడలింప**
**జనువాని కరువక చనగగలదె!**
**చిచ్చులో బడెడు వృశ్చికమును వెడలింప**
**జనువాని మీటక సడలగలదె!**
**పెనువెల్లి బడిపోవు బెబ్బులి బరికింప**
**జనువాని మ్రింగక మనుపగలదె!**
**బురద గోతను బడ్డ పోట్లావునెగనెత్త**
**జనువాని పొడవక జరగగలదె!**
**అవనిలోపల ఖలుని చెయ్యంబు మీఱ**
**మనుప జనువాని చెఱపక మానగలదె?**
**భూషణవికాస! పీఠికాపుర నివాస**
**కుముద హిమకోటి సంకాశ! కుక్కుటేశ!**

భూజనులచేత స్తుతింపబడుతున్న కుముదహితకోటి సంకాశా! కలువలకు హితుడైన చంద్రుడా! కోటి శశాంకుల కాంతి పుంజములతో ఆనందమొసగే వెన్నెలలు ప్రసరింపచేసే పీఠకాపుర నివాస కుక్కుటేశ్వరా! ఈ పద్యం ద్వారా (లోకులు పలుకాకులు కదా) నా మనవిని అవలోకించుమయా!

ఆయనగారి మనసెంతో గాయమైంది. కనిపించే వారంతా మంచివారని భావించేవారికి కడగళ్ళు ఎక్కువ. వారికి తప్పు లెన్నడమే తక్క వేఱు విషయం తెలియదు. వారు చేయలేని పనిని మరొకరు చేస్తున్నారనే జుగుప్సాభావం ఎక్కువ.

ఈ విషయాన్నే కవిగారు చెప్పారు. ప్రపంచంలో అధర్ముడు, అసహనపరుడు, అధముడూ, నీచుడైనవాడు, క్రూరుడు, దుష్టుడు, దుర్మార్గుడూ, దుర్మదాంధుని కంటపడడం మనస్సుకు అనేకంగా అశాంతి కల్పిస్తుందట. ఎలా అంటే!

బావిలో పాము పడిపోయిందే, దాన్ని బయటకు తీద్దామని తీస్తే కాటేయకుండా ఉంటుందా? అలాగే అగ్నిలో పడిపోయింది కదాయని తేలును బయటికి తీస్తే కుట్టకుండా ఉంటుందా! అలానే పెద్ద ప్రవాహంలో పడిన పెద్దపులిని రక్షించినా, చంపక మానుతుందా? బురదగోతిలో పడిపోయింది కదాయని పోట్లగిత్తయైనా ఫలితంగా పొడవకుండా ఉంటుందా. ●

**తెలుగు భాషకు సేవచేసేవారు లేరు. తప్పిదాలెంచువారు తండోపతండాలు.**

# నాయకులు ఆవుల్లా కుమ్ముకుంటూంటే ప్రజలు దూడల్లా నలిగిపోతున్నారు

మీ 'సంపాదక హృదయం' (అక్టోబరు 2011)లో ఆవేదన లక్షలాది ఆంధ్రుల హృదయ స్పందన! వెనకటికి ఎవరో "లోకం బాధ శ్రీశ్రీ బాధ" అన్నట్లు, తెలుగువారి బాధ మీ బాధ అని మీ రచన నిరూపించింది. ఏనాడో 'తెలుగువారిలో ఐకమత్యం లేద'న్న మాట నేడు మరోసారి దాఖలా ఐంది. పొట్టి శ్రీరాములుగారి ఆత్మాహుతితో ఆంధ్రరాష్ట్రం అవతరించిందన్న తెలుగువారి సంతోషం సమైక్య రాష్ట్రాన్ని నిలబెట్టుకోవడంలో నేడు విఫలమైంది.

కేంద్ర ప్రభుత్వం, కాళ్లు చచ్చుపడి వూతకర్రల సాయంతో నుంచుంది. ఇంక దాని మనస్సులో సత్తువ ఏనాడో చచ్చింది. చలిచీమలు నేడు పోగై కేంద్రాన్ని బెదిరించడం చూస్తే "బలవంతమైన సర్పము చలిచీమల చేత చిక్కిచావదె సుమతీ!" అన్నట్లుంది. తెలంగాణా వుద్యమాన్ని పడగొట్టడానికి ఇందిరమ్మ తల్లి తలప్రాణం తోకకు వచ్చింది నాడు! నేటి కేంద్రం ప్రాణంలేని వుట్టి మట్టిబొమ్మ! పాపం ఏం చేయగలదు?

నేను మద్రాస్‌కు 1948లో వచ్చాను. ప్రవాసాంధ్రుణ్ణి. మీరన్నట్లు "భాషాపరంగా స్వాభిమానపరంగా సహజ హక్కుల్ని కోల్పోయి మేం బతుకుతున్నాం." (పుట 6)

ఆంధ్రలోనే నేతలు ప్రజల బ్రతుకుల్ని ఒక తోవకు మళ్లించలేదు. ఇంక మా ప్రవాసాంధ్రుల గురించి ఏం పట్టించుకుంటారు? ఇటు జంతువులు కాక, అటు పక్షులూ కాకుండా. గబ్బిలాల గతి పట్టింది మాకు.

తమిళనాడుతో పోలిస్తే అన్ని వనరులూ, అవకాశాలూ అధికంగా వున్నా ఆంధ్ర నేతల నాయకత్వంలో ఏం అభివృద్ధిని సాధించింది? ఈ రెండుచోట్లా అవినీతి వుంది. నేతలు ఒకళ్లవెనక ఒకళ్లు గోతులు తవ్వుకుంటూ స్వార్థం చాటుతూనే వున్నారు. ఒకే కాంగ్రెస్ పార్టీలో ఎందరో నాయకులు! ఒకే మాట మీద, ఒకే పెత్తనంతో ఏ పార్టీ వుంది కనుక! ఎంత డబ్బు తింటున్నా, తమిళనాడు నేతలు ప్రజలకు ఎంగిలి మెతుకులు విదులుస్తున్నారు. వోట్లు రావేమో అన్న భయంతో అభివృద్ధి పథకాలు అమలుపరుస్తున్నారు. దేశంలో తమిళనాడును అభివృద్ధిలో ఎలాగో మొదటి శ్రేణికి తేవాలనే ఆలోచనైనా వీళ్లకి వుంది. ఆంధ్ర రాష్ట్రం వచ్చింది. ఎక్కడున్నావే గొంగళీ! అంటే "వేసిన చోటే వున్నాను" అన్నట్లుంది ఆంధ్రదేశం. రైతుల కష్టాలు తీరలేదు సరికదా, "ఇంతింతై వటుడింతయై" అన్నట్లు నానాటికీ పెరుగుతూనే వున్నాయి. వ్యవసాయంలో అగ్రతాంబూలం అందుకున్న ఆంధ్రదేశం రైతుల ఆత్మహత్యలకు నెలవైంది. రాజకీయాల కుమ్మక్కులో నలిగి, ప్రజలు "ఆవులు కుమ్ముకుంటూంటే దూడల్లా నలిగిపోతున్నాయ్ అన్న చందాన ఉన్నది"! "రేపు మనం పదవుల్లో వుండవేమో" అన్న దూరపు చూపు నేతలకు జేబులు నింపుకోడంలోనే వుంది; వాళ్ల పదితరాల కుటుంబాల భవిష్యత్తును బ్యాంకుల్లో పదిలంగా నిలవ వుంచుకోవడంలోనే వుంది! పార్టీల లేబుల్స్ వేరైనా, నేతల బుద్ధులు వొకటే!

"విశాలాంధ్ర", "సమైక్యాంధ్ర" అన్న మాటల్ని ఇకపై మనం నిఘంటువుల్లోనే వెతకాలి! తెలంగాణా వుద్యమానికి కారణం ఓవిధంగా మనమే అనిపిస్తుంది. బంగారం పండే తెలంగాణా భూములూ, వనరులూ తెలంగాణా వారిని అభివృద్ధి పరచలేదు.

విశాఖ, గుంటూరు, తెనాలి, విజయవాడలాంటి చోట్ల నుంచి హైద్రాబాద్‌కు వచ్చి స్థిరపడ్డ తెలివైన బుర్రలు భారీ పరిశ్రమలూ, రియల్ ఎస్టేట్ బిజినెస్‌లూ, సినిమా స్టూడియోలూ, వ్యాపారాలూ సాగిస్తూ కోట్లకు పడగలెత్తారు. వీరికీ నేతలకూ 'నెక్సస్' వుండనే వుంది. చాలావరకు తెలంగాణాను వీరు వాడుకున్నారు. వీళ్ల దోపిడీతో, పలుకుబడిలో, అంగబలం – అర్థబలాలతో తెలంగాణా అమాయక ప్రజలు తెల్లముఖం వేశారు. నాటి నైజాం పాలనకూ నేటి పాలనకూ తెలంగాణాలో చెప్పుకోదగ్గ వృద్ధి లేదనే అభిప్రాయం వారిలో వుంది.

రేపు తెలంగాణా వస్తే, పై పలుకుబడి పెట్టుబడిదారుల వ్యవస్థల కూటిలో మట్టి పడుతుందన్న బెంగ పట్టుకోవడంలో ఆశ్చర్యం ఏం వుంది? వాళ్ల పెట్టుబడుల గతి ఏంకాను? "అందాల హైదరాబాద్" చేయిజారిపోతే అలాటి భాగ్య నగరం ఆంధ్రలో సమానమైనది ఏది? అన్న ప్రశ్నతో అప్పుడే ఎన్నో వర్గాలు తర్జన భర్జనలు సాగిస్తున్నారు. నాయకులు ఇంతకాలం తెలంగాణా అభివృద్ధిమీద శీతకన్ను వేసి, వాళ్ల వాళ్ల వూళ్లనూ, జిల్లాలనూ, జేబులనూ వృద్ధిపరచుకోవడంతో తెలంగాణా ప్రజలకు "కాకుల్ని కొట్టి రాబందులకు వేస్తున్నట్లు" తోచి, చాలాకాలంగా వోర్చుకున్న కడుపు మంటను ఇప్పుడు భగ్గుమని కక్కక తప్పలేదు.

కె.సి.ఆర్. లాంటివారు నిజంగా తెలంగాణాను అభివృద్ధిపరిస్తే తెలంగాణా ప్రజల ఆశ నెరవేరుతుంది. ఐతే అధికారం వచ్చాక వీరూ వారే కాకతప్పదేమో! ఈ విషయంలో చరిత్ర అనాదిగా మనకు పాఠం చెప్పినా మనకు బుద్ధిరావడం లేదు. రాజకీయ నాయకులకు ముందు నిరుద్యోగ సమస్య తీరుతుంది!

రేపు చిన్న రాష్ట్రంగా చితికినా పదవీ వ్యామోహం బలిసి, నేతలకు మళ్లీ పెద్ద రాష్ట్రంలోలాగే పెద్ద మంత్రివర్గాలు కావాలి! పెద్ద హంగులు కావాలి! అట్టహాసాలూ, పటాటోపాలూ కావాలి! కొంతకాలమయ్యాక మళ్లీ వీళ్లల్లో కీచులాటలూ విద్రోహ చర్యలూ తప్పవు. మద్రాసు రాజధానిలో మనం వుంటే మన బాగోగులు చూసుకోడానికి అవకాశం లేదని విడివడి ఆంధ్రరాష్ట్రం తెచ్చుకున్నాక, అక్కడ మాత్రం మన బాగోగులు బాగుపడ్డాయా? గుడ్డిలో మెల్లకు మల్లే కాస్త అభివృద్ధి జరిగినా, ప్రజల దరిద్రం ఎక్కువయిందే కాని తగ్గలేదు. స్వార్థవర్గాలు లాభాలు వృద్ధి చేసుకున్నారు. ఏ పెట్టుబడీ లేని రాజకీయాల్లో దిగితే, కోటీశ్వరులే కాదు, బిలియనీర్లు కావచ్చనే అభిప్రాయం అన్ని పార్టీలో ప్రబలింది. ఇంక దేశం మాట ఎవడికి కావాలి?

నేడు తెలంగాణా; రేపు రాయలసీమ. ఇలా విశాలాంధ్ర రొట్టెలా విరిగి రాజకీయనాయకుల నేతిలో పడ్డట్టైంది. ఉద్రేకంతో కళ్లు మూసుకుపోతే, ఆలోచనలకు ఎడం లేదు. ప్రజల్నీ, విద్యార్థుల్నీ, వుద్యోగుల్నీ ఉభయపక్షాలవారూ 'మరబొమ్మలకి 'కీ' ఇచ్చినట్లు, ఆడిస్తున్నారు. లాభనష్టాలు ఆలోచించి, ఎక్కడ పొరపాటు జరిగిందో సరిదిద్దుకోడానికి నైతిక శక్తీ, స్వార్థరాహిత్యం, పశ్చాత్తాపం నాయకులకూ లేదు; జనానికీ లేదు, గొర్రె దాటు వేసిన జనాన్ని సరైన తోవలో నడిపించే గొర్రెల కాపరి మనకు లేదు.

"నా తెలంగాణా – కోటి రతనాల వీణ!"

అన్న దాశరధి గొంతాయనతోనే మూగ పోయింది. మన కళ్లకు దాని నాదం చెవులకు సోకలేదు.

– ప్రొఫెసర్ పి. గోపీచంద్
ఐ.ఐ.టి. మద్రాస్, చెన్నై


(ఈ వ్యాసాన్ని లోగడ 'నడుస్తున్న చరిత్ర' పత్రికకు వ్రాసారు రచయిత. అయిననూ ప్రస్తుత చరిత్ర అలాగే ఉన్నది కాబట్టి ప్రచురించాం. రచయిత వాడిన ప్రవా సాంధ్రులమనడం అనే మాట మాకు రుచించలేదు.)


SOUTHERN TRAVELS™
happy holidaying...
SOUTHERN TRAVELS PVT.LTD.
(Recognised by Ministry of Tourism. Govt. of India) Since 1970
18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 05.
Tel. : 011-4353 2800 (100 Lines), 2875 3466
Fax : 011-2875 7308, 4250 2090
e-mail : info@southerntravels.in
Winners of National Award as "The Best Domestic Tour Operator"
2 Times in a row securing 1st Position in India from the Ministry of Tourisim, Govt. of India
Book online through www.southerntravels.com
Our Tour Packages, Hotels in India & Domestic / Flight Tickets
Chennai : 044-2538 5253 Mumbai : 022 - 2501 0027
Vijayawada : 0866 - 257 6624 Vizag : 0891 - 274 5565
Bangalore : 080 - 2226 2633, Hyderabad : 040 - 2331 8866

క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్ HOTEL SOUTHERN
ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ
HOTEL SOUTHERN™ style. comfort. enjoy.
ఆధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతితెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ "HOTEL SOUTHERN, Karol Bagh, New Delhi లోని ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 100 రూములు, Business Centre, విజయవాడ / అమరావతి రెస్టారెంట్లు గల హోటల్ సదరన్‌లో విడిది చేయగలరు.
Free pick up from Nizamuddin / New Delhi Railway Stations and Domestic Airport

# జాతీయ VBJ అంతర్జాతీయంగా దేవతా విగ్రహాల తేజస్సునుద్దీపింపచేసే నవరత్న ఖచిత బంగారు నగలూ, కిరీటం, వెండి కవచములు తయారు చేసిన సంస్థ!

వివేకానందుడు కాలిడిన భోగభూమి అమెరికాలోని చికాగో నగరం అనేక శ్రీమంతులైన తెలుగు వారికీ, సిరిమంతుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికీ కొలువైన నగరం. అక్కడ ఔరోరాలో ఏడుకొండలవాడి స్థాయికి ఏ మాత్రమూ తగ్గని విధంగా శ్రీ వేంకటేశ్వ రాలయమును నిర్మించారు. మూల విరాట్ కూడా తిరుమల ఆలయంలోని శ్రీవారి మూలవిరాట్ వలెనే ఉంటుంది. దివ్యాభరణాలను అంత తేజోమయంగా ఉండేట్టు చెన్న పట్టణంలోని వుమ్మిడి బంగారు వంశీయులు వుమ్మిడి రంగనాథం, వారి పుత్రులు జితేంద్ర, అమరేంద్రలు నిర్వహిస్తున్న **VBJ** వుమ్మిడి బంగారు జ్యువెలర్స్ సంస్థ తయారుచేసింది. ఆకాశరాజు చేయించి యిచ్చిన వజ్రములు పొదిగిన స్వర్ణ కిరీటమునకు దీటుగా వజ్రాలు, రత్నాలు పొదిగిన స్వర్ణ కిరీటమును తయారించి యివ్వడంతో ప్రారంభించిన **VBJ** మూల విరాట్‌కు చేయని ఆభరణాలంటూ లేవు. మూడు నెలల కాలంలో విరివిగా పనివాళ్ళను పెట్టి జితేంద్ర, అమరేంద్రల పర్యవేక్షణలో అందంగా చేసి పంపడం చికాగో శ్రీవారి ఆలయపాలక కర్తలకు అద్భుతంగా నచ్చింది. దానితో వారు శ్రీవారి ఆభరణములన్నిటినీ **VBJ** వారి చేతనే చేయిస్తూ వచ్చారు. చికాగో నాకు బాగా పరిచయ మున్న నగరం. ఎందరో 'ప్రముఖాంధ్ర' అభిమాన పాఠకులున్నారు. వారు కూడా ఈ అభరణముల పనితనాన్ని శ్లాఘిస్తూంటే నాకెంతో ఆనందం కలిగినది.





అప్పుడు నేనే అన్నాను. ఆధునికతను జోడించి ప్రాచీనతను తగ్గకుండా ఆభరణములు తయారు చేయడంలో **VBJ** వారి ప్రత్యేకతే ప్రత్యేకత. తండ్రి రంగనాథం, వారి కుమారులు జితేంద్ర అమరేంద్రలను వజ్ర నగల విషయంలో ప్రత్యేక శిక్షణ పొందుటకు బెల్జియం పంపారు. పూర్వం ప్రతాపరుద్ర చక్రవర్తికి తెలిసిన వజ్ర పరిజ్ఞానం, శిక్షణలో వీరూ పొందారన్నాను. –గోటేటి

ఇటీవల చికాగోలోని శ్రీ వేంకటేశ్వర స్వామి మూల విరాట్టుకు 'కఠారీ'ని కూడా **VBJ** వారే తయారించి పంపారు. **1768** గ్రాములబంగారంలో **3.34** క్యారెట్ వజ్రాలతో బాటు, నవరత్నాలను పొందించి చక్కగా చేసి పంపించారు. (శ్రీవారి 'కఠారి'యే 'అన్నమయ్య' జన్మించిన కథొకటి ఉన్నది. ఈ కఠారిని తిరుమలలోని 'కఠారి' లానే తీర్చిదిద్దారు.)

## నామక్కల్ ఆంజనేయస్వామికి స్వర్ణకిరీటం

తమిళనాడులోని 'నామక్కల్' లో సుప్రసిద్ధి నొందిన ఆంజనేయస్వామివారి ఆలయం ఉన్నది. ఆ ఆలయం వారు కూడా **VBJ**కు స్వర్ణకిరీటం తయారుచేయమన్నారు. **6057** గ్రాముల స్వర్ణంలో మంచి కాంతులీనే పచ్చ (మరకతం)ను పొదివి, రెండే రెండు నెలల్లో తయారుచేసి యిచ్చారు. ఇలా ఎన్నో, ఎన్నెన్నో ప్రసిద్ధినొందిన ఆలయ మూలవిరాట్‌లకు ఆభరణాలు చేయడమేగాకుండా–కొన్ని ఆలయాలకు వెండి తలుపులు కూడా చేసారు. తెలుగువారి రంగారు బంగారు సంస్థ **VBJ** సంస్థను మనసారా అభినందిస్తున్నాం.

## జీ.వి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

**ఆశయసిద్ధి కోసం దృఢమైన కోరిక ఉండాలి. పోరాటానికి వజ్రసంకల్పం అవసరం.**

- స్వామి వివేకానంద



భారతదేశంలో ఏ నలుగురూ కలిసినా అందరినీ ఆలోచింపచేస్తున్న అంశం అవినీతి. అన్నాహజారే ఉద్యమానికి జనం రావడం లేదుట. ఎక్కడ చూచినా ఇదే చర్చ. ఆ ఉద్యమం ప్రారంభించి ఇంకా సంవత్సరం కూడా కాలేదు. వారిపై ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించిందో, ఎన్ని అడ్డంకులు సృష్టించిందో అందరికి తెలిసినదే. స్వాతంత్ర్య సమరం కనీసం 200 సంవత్సరాలు జరిగింది. ఈ అవినీతి, లోక్‌పాల్ బిల్ అనేవి అటువంటి పోరాటమే. దీనికి అత్యుత్సాహము పనికిరాదు. అందుకని నీరుగారడం మంచిది కాదు. దృఢమైన వజ్రసంకల్పం కావాలి. చివరిదాకా పోరాడే తత్వం అలవరుచుకోవాలి. పరిస్థితుల్ని ఎదుర్కొని పోరాడుతూ వెయ్యిసార్లు అపజయం ఎదురైనా మళ్ళీ మళ్ళీ ప్రయత్నం చెయ్యాలి. అల్ప విషయాలను, అసత్య ప్రచారాలను చూసి కుంగిపోకూడదు. మనమందరం విలువలతో కూడిన మనుష్యుల్లాగా ఎలా జీవించాలో నేర్చుకోలేకపోయాం. కాబట్టి అనవసర వివాదాలలోకి పోకుండా, బేధాభిప్రాయాలను ప్రక్కనపెట్టి, వాగ్వివాదాలకు పోకుండా, పబ్లిసిటీకి ఆశపడకుండా చిత్తశుద్ధితో చేసే పోరాటానికి ఎప్పుడు జనుల అండ ఉంటుంది. మనకు లోక్‌పాల్ బిల్ అవసరమే. ప్రతీసారి ధర్నాలు, నిరాహారదీక్షలు చెయ్యకుండా అక్కడక్కడ సభలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేసే ఏర్పాటుచేయటం ఉత్తమం. అప్పుడు ప్రజలు మీరు కోరుకున్న సంఖ్యాబలంలో హాజరు కాగలరు. సాధారణ మానవుడికి వెబ్‌సైట్‌లు, ఇంటర్‌నెట్‌లు తెలియవు. కాబట్టి వారికి తెలియపరచడం ఎంతైనా అవశ్యం. ఇటువంటి ప్రయత్నాలు చేపట్టేటప్పుడు సమన్వయం అవసరం, సహనం అవసరం. నిరాశ, నిస్పృహలకు తావివ్వకూడదు. ప్రలోభాలకు తావివ్వకూడదు, ప్రతీకారేచ్ఛ వుండకూడదు. ఆవేశం వుండకూడదు. దీక్షలను, ఐకమత్యాన్ని భగ్నం చెయ్యడానికి ఎన్నో ప్రయత్నాలు జరుగుతాయి. అంతరాయాలు, అవాంతరాలు వచ్చినప్పుడు అలజడి చెందకుండా సమన్వయం పాటించాలి. ఇవన్నీ అన్నా బృందానికి అవసరం. వారి సంకల్పం మంచిది కాబట్టి వారికి మన శుభాశీస్సులను తెలియచేస్తూ, వారిని రేణుకాచౌదరిలా హేళన చెయ్యకుండా నాలుగు మంచి మాటలతో వారిని ఉత్సాహపరుద్దాం.

* * *

మంగుళూరులో పుట్టినరోజు పార్టీ జరుపుకుంటున్న ఒక ఇంటిలోకి కొందరు వెళ్ళి వారు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వారిని బయటకు లాక్కొచ్చి నాలుగు బాదారు. ఎప్పటిలాగే మీడియా వారు, వారిని హిందూ అతివాదులుగా గుర్తించి అన్ని ఛానళ్ళలోను కావలసినంత కవరేజీ ఇచ్చారు. నేను టి.వి. చూసాను. చాలీచాలని బట్టలతో వారు బయటికి పరిగెత్తుకుంటూ వచ్చారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నారని కొంతమంది, కాషాయ తీవ్రవాదులని కొంతమంది, హిందూ టెర్రర్ అని కొంతమంది ఎవరి నోటికొచ్చినట్టు వారు వాగారు. ఎవరు చేతికొచ్చినట్టి వారు వ్రాశారు. వారు తన్నుతుండగా ఆ పిల్లలు చాలీచాలని దుస్తులతో మొహానికి చెయ్యి అడ్డం పెట్టుకుని కెమెరాలకు కనపడకుండా పరిగెత్తుకుంటూ బయటకు వచ్చారు. నిజంగానే ఆ పార్టీ సభ్యంగా జరిగివుంటే, ముఖానికి ఆ చేతులు అడ్డు ఎందుకు లేక వారెందుకు ప్రతిఘటించలేదు. అప్పుడు నోరుమూసుకుని ఇప్పుడు రాద్ధాంతం ఎందుకు. తల్లిదండ్రులు చేయని పనిని వారు చేసినందుకు అభినందించాల్సింది పోయి, నిందించడం ఎందుకు? చట్టాన్ని మన చేతుల్లోకి తీసుకోకూడదు. కాని ఇదివరలో పెద్దలు వీధిలో ఆకతాయి కుర్రగాళ్ళు చిలిపిపనులు చేసినప్పుడు వారిని పిలిచి మందలించడం, కొంచెం హద్దుమీరితే నాలుగు తగిలించడం వుంటూ వుండేవి. అప్పుడు ఇన్ని ఛానల్‌లు, ఇన్ని పేపర్లు వుండేవి కావు. ఎవరికి తెలిసేవి కావు. తెలిసినా మంచి పని చేసారని అభినందించేవారు. ఆ ఇంటిలో నుంచి నాలుగు తన్ని పార్టీ చేసుకుంటున్న వారిని బయటికి తరిమి వారు ఒకసారి చేసిన పనిని బ్రేకింగ్ న్యూస్ పేరుతో ఒకొక్క ఛానల్‌లో వందసార్లు చూపించడం ఎంతవరకూ సమంజనం? సెక్యులర్ అంటూ ప్రతీదానిని హిందూ తీవ్రవాదం అనడం ఎంతవరకు కరెక్ట్. ఈ చిన్న విషయాన్ని మూడురోజులపాటు ప్రసారం చెయ్యడం హిందువులను అవమానపరచటమే. ఇక్కడ మీకు హిందువులను కించపరచటం అని ఎందుకు చెపుతున్నానో ఈ క్రింది విషయం చదివితే తెలుస్తుంది.

కొద్దిరోజుల క్రితం (వారం, పదిరోజులలోపే) కాశ్మీర్‌లోని ముస్లిములు అక్కడికి విహారయాత్రకు వచ్చేవారిని (టూరిస్టులను) శరీరానికి అంటిపెట్టుకునే దుస్తులలో రాకూడదని అలా వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. దీని గురించి ఎవరూ పట్టించుకోలేదు. ఏ ఛానల్‌లోను దానికి కవరేజి లేదు. పదే పదే పలుమార్లు చెప్పలేదు. ఎందుకు? హిందువులు అన్నీ సహిస్తారు. సహనపరులు, ఎక్కువగా దౌర్జన్యాలకు దిగరు హింసకు దిగరు. కాబట్టి వారిని ఎన్ని అన్నా ఫరవాలేదు. పెద్దగా తిరుగుబాటు వుండదు, అల్లర్లు వుండవు. అదే ముస్లిములను ఏదైనా అంటే వారి ఓట్లు పడవు. ఒకరికి వందమంది నోరేసుకుని ఛానల్‌లో గంటలు గంటలు వాదనకు దిగుతారు. ఇప్పుడిప్పుడే కాశ్మీర్‌లో హింస తగ్గినందువల్ల అక్కడ మళ్ళీ విహారయాత్రలు ప్రారంభమయ్యి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోంది. ఇటువంటి సమయంలో ఈవిధమైన హెచ్చరిక యిచ్చిన ముస్లిము గ్రూపులను ఖండించాలా? లేదా? హిందువులు హిందూదేశంలోనే చులకనవ్వడం ఒక్క భారతదేశంలోనే జరుగుతుంది. ఇంకెక్కడా జరగదు.

* * *

నూరుకోట్లకు పైగా జనాభాతో ఎక్కడ చూసినా జనసందడితో వుండే భారత పుణ్యభూమిలో నాయకుల కొరత ఏర్పడింది. ప్రజలకు సేవ చెయ్యాలనెడి సేవా భావం పోయి ఆ ప్రజలను బిచ్చగాళ్ళగా తయారుచేసే నాయకులు ఎక్కువయ్యారు. సబ్సిడీల పేరుతో ప్రజలను సోమరిపోతులను చేసి తద్వారా వారిని బిచ్చగాళ్ళగా చెయ్యడంలో కృతకృత్యులయ్యారు. ఈ పోటీ ప్రపంచంలో రాజకీయ పోటీల కారణంగా ఒకరిపై ఒకరు వారి వారి ప్రయోజనాల కోసం తన కుటుంబం మాత్రం బాగుంటే చాలుననే భావంతో వారి ప్రయోజనాలే ముఖ్యంగా గల నాయకుల వల్ల భారతదేశ ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తూ వారిని విదేశాలకు తాకట్టు పెట్టారు. మన సనాతన ధర్మంలో పేర్కొనే తరతరాల త్యాగాన్నీ, సేవను, ధర్మాన్ని బోధించే ధర్మగ్రంథాలను ప్రక్కనపెట్టారు. లోపభూయిష్టమైన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు. విదేశాలలో చదువుకుని వచ్చి మంత్రులయ్యి సనాతనంగా వస్తున్న ఈ దేశ శాస్త్రీయ విధానాలను ప్రక్కకు పెట్టే నాయకులు ఎక్కువయ్యారు. ఆమధ్య అహ్లువాలియాగారు రోజుకి 27 రూపాయలు వుంటే చాలు బతికేయచ్చు అన్నారు. పి.చిదంబరంగారు మినరల్ వాటర్ బాటిల్ తాగుతున్న వారిని చులకనగా మాట్లాడారు. అసలు ఇన్ని పుణ్య నదులున్న భారతదేశంలో నీరు కొనుక్కోవడం సిగ్గుచేటు. మనల్నీ స్థితికి తీసుకువచ్చిన నాయకుల్నేమనాలి. ఒక ప్రయోజనం కోసం లోక్‌పాల్ బిల్ కోసం నిరాహారదీక్ష చేస్తున్నవారిని రేణుకా చౌదరి గారు చేస్తే చెయ్యనివ్వండి, అది వారి ఆరోగ్యానికి మంచిదంటూ అపహాస్యం చేసారు. ఇవన్నీ నాయకత్వ లక్షణాలు కావు. వీరందరికి నాయకత్వం వహిస్తున్న మన్‌మోహన్‌సింగ్ గారు ఏమాత్రం విలువలు లేని నాయకుడుగా వున్నారు. కనీసం నోరు సంభాళించుకోండి అని కూడా చెప్పలేకపోతున్నారు. స్వామి వివేకానంద వంటి ప్రవక్తలు చెప్పినవి వినకుండా, పాశ్చాత్య విద్యావేత్తలు చెప్పినవి అనుసరిస్తూ, వారు చెప్పిందే వేదంలాగా భావిస్తే ఎలాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయో అందరికి తెలిసినదే. స్వాతంత్ర్యం వచ్చి అరవై ఏళ్ళయినా ఇంకా అన్నానికి అలమటించే అభాగ్యులు, కనీసం పాఠశాలకు కూడా వెళ్ళలేని అమాయకులు వున్నారు. కొన్ని దశాబ్దాలుగా అమాయక ప్రజల రక్తాలను జుర్రుకుంటూ, వారిని పాదాల క్రింద అణగద్రొక్కే నాయకులు ఎక్కువగా వున్నారు. ఒక జాతిగా మనం మన వ్యక్తిత్వాన్ని కోల్పోయాం. మనం అన్నిటికి మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకుంటాం. ఆయన రామరాజ్యం కావాలని ఆశపడ్డారు. కానీ మనం రాముణ్ణే విమర్శిస్తూ వుంటాం. కాని ఈ నాయకులందరూ ఓటు కోసం “ఇది చేతు, నది చేతు, ఎన్నియో చేతు’ అంటూ వచ్చి నాయకుడయ్యాక వట్టి చేతులు చూపిస్తారు. మన పాలకులు లేక నాయకులు భారతదేశ గత చరిత్రను, వైభవాన్ని గుర్తుంచుకొని సమైక్య జీవనానికి, ప్రజా సంక్షేమానికి తమ శక్తియుక్తులను వెచ్చిస్తారని, వెచ్చించాలని ఆ భగవంతుని ప్రార్థిద్దాం. ●